వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సౌండ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచితి శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 75 విశాఖపట్నం, 27 డిసెంబరు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఏపీలో భూముల రీ-సర్వేపై అంతిమ సమీక్ష

అమరావతి : వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష (భూముల సమగ్ర రీసర్వే)పై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ ఇవాళ సమీక్ష నిర్వహించారు. సర్వే తాజా పరిస్థితి, పూర్తయిన చోట ప్రజలకు భూహక్కు పత్రాల అందజేత, సర్వే రాళ్ల వ్యవహారం, అర్బన్ ప్రాంతాల్లోనూ సర్వే చేపట్టడంపై అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలు ఇచ్చారు.

రీ- సర్వే అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమమని సీఎం జగన్ ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు. పందేళ్ల తర్వాత మరలా సర్వే చేస్తున్నాం అంటే నిజంగానే కొత్త చరిత్ర లిఖిస్తున్నట్లేనని జగన్ తెలిపారు. రీ సర్వే పేరుతో మహాయజ్ఞం చేస్తున్నామని, వాటి ఫలాలు కచ్చితంగా ప్రజలకు అందాలన్నారు. సర్వేలో కచ్చితంగా నాణ్యత ఉండాలని ఆదేశించారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతమంది సర్వేయర్లు, సర్వే సిబ్బంది మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్నారని, తొలివిడతలో సర్వే పూర్తయిన 2 వేల గ్రామాలకు సంబంధించి భూహక్కు పత్రాలు అందించే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. జనవరి నాటికి ఈ కార్యక్రమం పూర్తి కావాలన్నారు.

తొలివిడత సర్వే పూర్తయిన 2వేల గ్రామాల్లో ఇప్పటివరకు 2 లక్షల మ్యుటేషన్లు, 92వేలు ఫస్ట్ లైన్ ఎంట్రీస్ జరగ్గా, 7,29,000 మందికి భూహక్కు పత్రాలు అందజేశామని సీఎం జగన్ కు అధికారులు తెలిపారు. 4.30 లక్షల సబ్ డివిజన్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. 19వేల భూవివాదాలను పరిష్కారమయ్యాయని చెప్పారు. ఫలితంగా ప్రజలకు రూ. 37.57 కోట్ల మేరకు ఆదా అయినట్లు వారు సీఎంకు తెలిపారు. మరో 2వేల గ్రామాల్లో రీసర్వే ప్రక్రియకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను సీఎంకు వివరించారు. వచ్చే ఫిబ్రవరి 15 నాటికి సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. అదే నెల చివరికల్లా భూహక్కు పత్రాలను కూడా అందజేస్తామన్నారు.

సమగ్ర సర్వే కార్యక్రమం సకాలంలో పూర్తి చేయడానికి అవసరమైన సిబ్బంది కొరత లేకుండా చూసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. గ్రామ సచివాలయంలో కావల్సినంత మంది సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీని కోసం సచివాలయాన్ని యూనిట్‌గా తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15వేల గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ కావాల్సిన సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఖాళీలున్నచోట వెంటనే నియామకాలు చేపట్టాలన్నారు. 22-ఏ సమస్య పరిష్కరించి హక్కు పత్రాలు అందజేసిన లబ్ధిదారులకు లేఖలు రాయాలని ఈ సందర్భంగా సీఎం అధికారుల్ని ఆదేశించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి వారికి జరిగిన మేలును తెలియజేసేలా.. లబ్ధి పొందిన ప్రతి వారికి వ్యక్తిగతంగా లేఖ రాయాలన్నారు. హక్కు పత్రాలు పొందిన వారందరికీ లేఖలు రాయాలన్నారు.

ఈ సందర్భంగా సర్వే

(మిగతా 2లో)

ఎన్నికలపై బీజేపీ అంతర్గత సర్వే

దేశంలో వరుసగా రెండోసారి 2019లో అధికారం అందుకున్న బీజేపీకి ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడంలేదు. ముఖ్యంగా పలు రాష్ట్రాల్లో మారుతున్న రాజకీయ పరిస్థితులు కాషాయ దళాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదం వినిపించిన ప్రధాని మోదీ, ఇతర బీజేపీ నేతలు ఇప్పుడు ఆ మాట అనేందుకు ధైర్యం చేయడం లేదు. దీంతో వాస్తవ పరిస్థితి తెలుసుకునేందుకు బీజేపీ నిర్వహించిన అంతర్గత సర్వేలో ఆ పార్టీ కనీసం 160 ఎంపీ సీట్లలో ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది.

బీజేపీ సీనియర్ ఆఫీస్ బేరర్లు పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ 160 సీట్లలో తాజా పరిస్థితిపై చర్చించారు. డిసెంబర్ 21న జరిగిన ఆఫీస్ బేరర్ల భేటీలో సమీక్ష నిర్వహించిన బీజేపీ కీలక నేతలు... ఎల్లుండి మరోమారు భేటీ ఈ సీట్లపై చర్చించబోతున్నారు. ఈ మొత్తం 160 సీట్లలో 100 సీట్లపై డిసెంబర్ 21న సమీక్షించిన బీజేపీ నేతలు.. ఇప్పుడు ఎల్లుండి ప్రధాని మోదీ సమక్షంలోనే మరో 60 సీట్లపై సమీక్షకు సిద్ధమయ్యారు. హైదరాబాద్ లో ఎల్లుండి ఈ సమీక్ష జరగనుంది.

ముఖ్యంగా బీహార్, మహారాష్ట్ర, యూపీ, మధ్యప్రదేశ్ వంటి ఉత్తర భారత రాష్ట్రాల్లో బీజేపీ ఈ 160 సీట్లలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. బీహార్‌లో బీజేపీ, జేడీయూ బంధం విడిపోయాక మారిన పరిస్థితుల్లో గతంలో ఉన్న నాలుగు సీట్ల ప్రతికూలత కాస్తా 10కి పెరిగినట్లు తెలుస్తోంది. ఇందులో నవాదా, వైశాలి, వాల్మీకి నగర్, కిషన్‌గంజ్, కతిహార్, సుపాల్, ముంగేర్, ఝుంజర్‌పూర్, గయా, పూర్నియా వంటి సీట్లు ఉన్నాయి. అలాగే మహారాష్ట్రలో బీజేపీ-శివసేన షిండే వర్గం అధికారంలో ఉన్నప్పటికీ గతంలో మహా వికాస్ అఘాడీ

(మిగతా 2లో)

జమ్మూ కాశ్మీర్‌లో చైనా, పాక్‌ల భారీ ఉగ్రకుట్ర భగ్నం

జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదుల ఎత్తుగడలను భగ్నం చేయడంలో భద్రతా బలగాలు, జమ్మూ కాశ్మీర్ పోలీసులు సఫలీకృతం అవుతున్నారు. నిత్యం జమ్మూకాశ్మీర్ కేంద్రంగా సాగుతున్న కూంబింగ్ ఆపరేషన్లలో ఉగ్రమూకను మట్టు పెట్టడమే కాకుండా, ఉగ్రవాదులకు సంబంధించిన అనేక రహస్య స్థావరాలు కనుక్కుంటూ ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేసే పనిలో పడ్డారు. ఎక్కడికక్కడ ఉగ్ర మూకను మట్టుబెడుతున్నారు.

ఉరీ లోని రాంపూర్ సెక్టార్ లో భారీ డంప్ స్వాధీనం చేసుకున్న ఆర్మీ

తాజాగా బారాముల్లా లోని యురీ సెక్టార్ లో నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదులు దాచిపెట్టిన భారీ ఆయుధాల డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. కాశ్మీర్ సరిహద్దుల్లో శత్రు దేశమైన పాకిస్థాన్, కుట్రలకు కేరాఫ్ అయిన డ్రాగన్ కంట్రీ తో కలిసి భారత్ పై దాడి కోసం దాచి పెట్టిన ఆయుధాల డంప్ ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ల నుండి అందిన సమాచారం మేరకు ఈ డంప్ ను స్వాధీనం చేసుకోగలిగారు అని ఆర్మీ ఇన్ఫాంట్రీ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ చంద్ర పురియా పేర్కొన్నారు. యురీ లోని రాంపూర్ సెక్టార్, నియంత్రణ రేఖ వెంబడి అనేక సార్లు ఆకస్మిక దాడులు జరిపామని, అనేకమార్లు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించామని తెలిపారు.

పీటిలో ఎనిమిది ఏకే 74 రైఫిల్స్, 24 ఏకే 74 రైఫిల్ మ్యాగజైన్లు, 7.62 ఎం ఎం ఏకే 24 లైవ్ అమ్యూనిషన్లు 560, పాకిస్తాన్ లో తయారైన హ్యాండ్ గ్రెనేడ్లు, చైనాలో తయారైన గ్రనేడ్లు, ఐ లవ్ పాకిస్తాన్ గుర్తు లతో కూడిన 82 బెలూన్లు, 12.30 ఎంఎం చైనీస్ పిస్టల్స్, 24 చైనా పిస్టల్స్ మ్యాగజైన్లు, భారీ మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మీ ఇన్ఫాంట్రీ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ చంద్ర పురియా వెల్లడించారు.

తాజాగా హత్లంగా నాలా సాధారణ ప్రాంతంలో ఎనిమిది గంటల పాటు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి రికవరీ చేశామని ఆయన చెప్పారు. కాశ్మీరులోయలో ఉగ్రవాద తగ్గుముఖం పట్టిందని, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి అని, దీంతో ఉగ్రవాదులలో నిరాశ వ్యక్తమవుతోందని మేజర్ జనరల్

(మిగతా 2లో)

స్పందనకు 194 అర్జీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న విజ్ఞప్తులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆర్జీదారులకు సమాధానం చెప్పాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ అన్నారు. తేదీ 26.12.2022 సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో మొత్తం 194 అర్జీలు అందాయి.

ఈ కార్యక్రమంలో డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రుషికొండ వెంకన్న ఆలయంలో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైకుంఠ ఏకాదశి మరియు ద్వాదశి సందర్భంగా జనవరి 1,2,3 తేదీ లలో ఋషి కొండ వద్ద గల తితిదే వారి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు గావించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి సరఫరా, క్యూలైన్లు ఏర్పాటు, మురుగుదొడ్లు ఏర్పాటు, పార్కింగ్, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, భీమిలి ఆర్ డి ఓ భాస్కర్ రెడ్డి, జివిఎమ్ సి మెడికల్ ఆఫీసర్ శాస్త్రి , వైద్య ఆరోగ్యశాఖ, ఫైర్, పోలీస్, తితిదే డిప్యూటి ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకటయ్య, ఎ ఇ ఓ రమేష్ బాబు, పర్యవేక్షకులు వెంకట రమణ, రవికుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విశాఖలో 9కోట్లు విలువ చేసే గంజాయి ధ్వంసం చేసిన పోలీసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ కాపులుప్పాడులో వివిధ కేసులో పట్టుబడిన గంజాయిని విశాఖ సీపీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ధ్వంసం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 22వేల కేజీల గంజాయి,23 కేజీల అఫీస్ ఆయిల్, 960 గ్రాములు గంజాయి చాక్లెట్లును కాల్చివేశామని, వీటి విలువ సుమారు 9 కోట్లు రూపాయలు ఉంటుందన్నారు.కోర్టు ఉత్తర్వులు మేరకు ఈ గంజాయిను ఇక్కడ కాల్చడం జరిగిందన్నారు.యువతి యువకులు గంజాయి తీసుకుకోడం వలన వాళ్ళ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.

సమాజంలో ఎక్కడైనా మాదక ద్రవ్యాలు వాడినట్లైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన 14500 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.పాడేరు, అరుకులో ఇంతకుముందు విరివిగా గంజాయి దొరికేది, కానీ ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా ఒరిస్సా రాష్ట్రం నుంచి ఇప్పుడు రవాణా ఎక్కువగా అవుతుందన్నారు. ఒరిస్సా నుంచి వచ్చే

(మిగతా 2లో)

శ్రీశైలంలో రాష్ట్రపతి ముర్ము-ప్రత్యేక పూజలు, ప్రసాద్ ప్రాజెక్టు ప్రారంభం

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇవాళ శ్రీశైలం భ్రమరాంబా సమేత మల్లిఖార్జునుడిని దర్శించుకున్నారు. ఉదయం హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో సున్నిపెంట చేరుకున్న రాష్ట్రపతి, అక్కడి నుంచి శ్రీశైలానికి రోడ్డు మార్గంలో బయలుదేరి వెళ్లారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

శ్రీశైలం ప్రధాన ఆలయంలోకి ప్రవేశించిన అనంతరం ముందుగా రత్న గర్భ గణపతి స్వామి వారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్లు.. తర్వాత పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మల్లికా గుండంలో ప్రతిబింబించే ఆలయ విమాన గోపురాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవార్లకు కుమార్చన జరిపించుకున్నారు. అనంతరం భారత రాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్లను అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను, శేష వస్త్రాలను, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి చిత్రపటాల జ్ఞాపికను అందజేశారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శనం తర్వాత ప్రసాద్ ప్రోగ్రామ్ కింద శ్రీశైలం ఆలయ అభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించారు. తర్వాత శివాజీ స్మారక కేంద్రాన్ని సందర్శించారు. రాత్రికి నందినికేతన్ అతిథి గృహంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడిది చేస్తున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా శ్రీశైలంలో పటిష్ట భద్రత ఏర్పాటుచేశారు. ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ డాక్టర్ హరి జవహర్ లాల్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఈఓ లవన్నలు రాష్ట్రపతితో కలిసి శ్రీశైలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

లాలూకు మరోసారి సీబీఐ షాక్

దిల్లీ: ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు గట్టి షాక్ తగిలింది. ఆయనపై ఉన్న అవినీతి కేసులో దర్యాప్తును సీబీఐ తిరిగి ప్రారంభించింది. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు చెందిన జేడీయూతో ఆర్జేడీ పొత్తు పెట్టుకున్న నెలల వ్యవధిలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

లాలూ యూపీఏ-1 హాయంలో రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. దానిపై 2018లో సీబీఐ విచారణ ప్రారంభించింది. అయితే దానికి సంబంధించిన విచారణ 2021లో ముగిసింది. ఈ కేసులో లాలూతో పాటు ఆయన కుమారుడు, బిహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, కుమార్తెలు చందా యాదవ్, రాగిణి యాదవ్ నిందితులుగా ఉన్నారు.

ఇదిలా ఉంటే, లాలూ ప్రసాద్ యాదవ్ ప్రస్తుతం దాణా కుంభకోణానికి సంబంధించిన కేసుల్లో శిక్ష అనుభవిస్తున్నారు. అయితే, అనారోగ్య కారణాలతో ఆయన బెయిల్‌పై బయట ఉన్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం సింగపూర్‌కు వెళ్లేందుకు కోర్టు అనుమతి పొందిన ఆయన.. కుమార్తె కిడ్నీ దానంలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. మరోపక్క, ఈ ఆగస్టులో భాజపాతో బంధం తెంచుకున్న నితీశ్ కుమార్.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో కూడిన మహా కూటమితో జట్టుకట్టారు. ఆ రెండు పార్టీల మద్దతుతో ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. తేజస్వీకి ఉపముఖ్యమంత్రి పదవి దక్కింది.

మరాఠా, కన్నడ సరిహద్దు వివాద గ్రామాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించండి: ఉద్ధవ్



ముంబై: మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదం రగులుతున్న నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న వివాదాస్పద ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలి శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాకరే డిమాండ్ చేశారు. సోమవారంనాడు మహారాష్ట్ర విధాన మండలి లో ఠాకరే మాట్లాడుతూ, కర్ణాటకలోని ఒక్క అంగుళం భూమి కూడా తమకు అవసరం లేదని, తమ భూభాగం మాత్రమే తాము కోరుతున్నామని అన్నారు. దీనిపై సుప్రీంకోర్టు ఒక నిర్ణయం తీసుకునేంత వరకూ, కర్ణాటకలో కలుపుకున్న మహారాష్ట్ర ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరాలని సూచించారు. ఈ తీర్మానాన్ని ఇవాళే సభ ఆమోదించి కేంద్రానికి పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వివాదాస్పద ప్రాంతాల్లోని ప్రజలంతా మరాఠీ మాట్లేడేవారని ఠాకరే చెబుతూ, భాషా ప్రాతిపదికగా రాష్ట్రాలు ఏర్పాటు జరిగేటప్పటికే సరిహద్దుల్లో మరాఠీ భాష వెళ్లూనుకుందన్నారు. ఏళ్ల తరబడి ప్రజలు మరాఠా మాట్లాడుతూ అక్కడ నివసించే వారని చెప్పారు. సరిహద్దు ప్రాంతాల వివాదంపై అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చేంత వరకూ వివాదాస్పద ప్రాంతాలైన బెళగవి, కార్వార్, నిప్పని ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలనే డిమాండ్‌కు తాము మద్దతిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండేపై విమర్శలు ఎక్కుపెడుతూ, సరిహద్దుల వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి చాలా దూకుడుగా ఉంటే షిండే మాత్రం మౌనం పాటిస్తున్నారని ఠాకరే అన్నారు.

శానిటరీ ఇన్స్పెక్టర్ బివి రామారావుకి ఘనంగా పౌర సన్మానము

గాజువాక, (విశాఖ సమాచారమ్):

జీవీఎంసీ 85 వార్డ్ మరియు 79 వ వార్డు ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ బొల్లాప్రగడ వెంకట రామారావు కి 85, 79 వార్డుల శానిటరీ సిబ్బంది మరియు స్థానిక ప్రజా సంఘాలు ఘనంగా పౌర సన్మానం చేయడం జరిగింది. 85 వ వార్డు కి నూతన శానిటరీ ఇన్స్పెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టిన డి సీతారామయ్యని అభినందించడం జరిగింది. బీవీ రామారావు మాట్లాడుతూ నావిధినిర్వహణకు సంపూర్ణ సహకార అందించిన శానిటరీ కుటుంబ సభ్యులకు, అధికారులకు, కార్పొరేటర్లకు, స్థానిక ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలియజేశారు. 1989 సంవత్సరంలో గాజువాక మేజర్ పంచాయతీ ఆఫీస్ నుండి గాజువాక భీమిలిపట్నం, అనకాపల్లి, 57వార్డు 56వ వార్డుల లో పనిచేసే ఇబీవల 70 వార్డుకి శానిటరి ఇన్స్పెక్టర్గా బదిలిఅయి జీఎంసీ గాజువాక జోన్ శానిటరి సూపర్వైజర్ గా కూడా విధులు నిర్వహిస్తున్నాను మా ఉద్యోగాలు సమాజంలో నిత్యము పరిశుభ్రత గురించి పనిచేయవలసి వస్తుంది స్వచ్

సర్వేక్షణ, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో శానిటరీ సిబ్బంది విశిష్ట కృషి చేసి విశాఖ నగరానికి ఎన్నో అవార్డులు తీసుకురావడం జరిగిందని అన్నారు. మన రాష్ట్ర సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి మంచి సంకల్పంతో సచివాలయం ఏర్పాటు చేయడం జరిగిందని సచివాలయాల శానిలరి, పర్యవరణ కార్యదర్శులు శానిటరీ సిబ్బందితో మమేకమై ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ బివి రామారావు ప్రజలకు ఇబ్బంది కలగకుండా శానిటరీ విషయంలో మెరుగైన సేవలు అందించారు.హుడుడ్ తుఫాను, కరోనా సమయములో ఆయన చేసిన సేవలు ఎనలేనివి ఆయన గాజువాక జోను శానిటరీ సూపర్వైజర్ గా ఉన్నందున ఈ ప్రాంతం కావలసిన జెసిపి, పోక్లెన్స్ లు శానిటేషన్ శానిటరీ సిబ్బందికి కావలసిన మౌలిక సదుపాయాలు చూడాలని సచివాలయాల శానిటరీ కార్యదర్శులకు మాస్టర్ గా శిక్షణ ఇచ్చారని అన్నారు. 85 వార్డు నూతన శానిటరీ ఇన్స్పెక్టర్ డి సీతారామయ్య సభాదక్షత వహించిన కార్యక్రమంలో విశాఖ నగర వైస్ఆర్సిపి సినియర్ నాయకులు బలరెడ్డి (శ్రీను, 79 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొబ్బారి సూర్య, గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి అప్పారావు, విశాఖ లైన్స్ క్లబ్ చైర్మర్సన్ కడిమి హనుమంతరావు 85వ వార్డు పీనమడక , పెదమడక సచివాలయాల శానిటరీ, పర్యవరణ కార్యదర్శులు జె నరేష్, ఎం (శ్రీను 85 ,79 వార్డుల శానిటరీ సూపర్వైజర్లు నర్సింగరావు భాను స్వామి చిత్ర నాగమణి మంగ వేణి బి సత్యవతి నూకరాజు మరియు శానిటరీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల అభద్రతపై సీఐటీయూ ఆందోళన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రాహిబిషన్ అఫ్ ఎంప్లాయిమెంట్ యాజ్ మాన్యూవల్ స్కావెంజర్స్ అండ్ డైర్ రిహాబిలిటేషన్ యాక్ట్-2013, (యాక్ట్ ఆఫ్ 2013) ప్రకారం పారిశుధ్యకార్మికులకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ కార్మికులకు సేఫ్టి పరికరాలు, రైన్ కోట్లు, మాస్కులు, గ్లౌజ్లు, సబ్బులు, నూనె, మంచి నీరు మరియు భద్రతా చర్యలు గత 3 సంవత్సరాల నుండి ఇవ్వనందున కార్మికులు అనారోగ్య పాలవుతున్నారు. దీర్ఘకాలంగా అనారోగ్యం పాలవుతూ మరణిస్తున్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్నారు. కరోనా కాలంలో మరణించినవారికి మరియు ఈ మధ్య మరణించిన యుజిడి కార్మికునికి ఎటువంటి పరిహారం ఇవ్వలేదు. ఈ ఎస్ ఐ చెల్లించకపోవడం వలన వైద్యం నిరాకరించడంతో వేలాది రూపాయలు కార్మికులు ఖర్చు చేసి అప్పులు పాలయ్యారు.

మహిళాకార్మికులను చెత్త తరలింపు వాహనాలపై ఎక్కించడం, డంపింగ్ యార్డులో అన్లోడ్ చేయించుటం, లోతైన గెడ్డల్లోకి యంత్రాలు బదులు మహిళా కార్మికులను దించి ప్రమాదకరమైన పనులు చేయిస్తున్నారు.

ఉదయం 6 గంటల నుండి విధులు కాకుండా ఉదయం 5.30 గంటలలోపే డ్యూటీలకు రావాలని బలవంతం చేయడం, అర గంట గ్రేస్ పీరియడ్ ఇవ్వకుండా అబ్సెంట్లు వేసి వేదించటం, ఎవరు డ్యూటీకి రాకున్నా లేదా చనిపోయిన వారిస్థానంలో, రిటైర్ అయిన పర్మనెంట్ మరియు కాంట్రాక్ట్ బేట్ సొర్సింగ్ కార్మికులు రిటైర్డ్ అయిన సరే కార్మికులను తమ గల్లీల్లో కాకుండా వేదిస్తూ, తిడితూ పని చేయిస్తున్నారు.

ఎస్. డబ్ల్యూ.ఎం రూల్స్-2000 ప్రకారం గాను, మైక్రో పాకెట్ ప్రకారం సచివాలయానికి, 1200 ఇళ్లకు 12 మంది సిబ్బంది అవసరం కాగా 6గురి చేతనే ఇంటింటి నుండి తడి పొడి చెత్త సేకరణ, రోడ్డు, మురికికాలువల క్లినింగ్ చేయిస్తున్నారు. మరియు క్లాప్ వాహనాలకు అదనంగా పనివారిని పెట్టకుండా ఏరిలో ఇద్దరిని వాహనాలపైకి తాత్కాలికమని చెప్పి కొసాగిస్తూ 4గురు చేతనే 7 చదరపు కిలో మీటర్ల వైశాల్యం గల ఏరియాల్లో సరాసరి 12 కిలోమీటర్లు రోడ్డు, 18 కి. మీ. డ్రైనేజీలను క్లీన్ చేయిస్తున్నారు. కార్మికుల అనారోగ్యం పాల్చె శెలవులు పెడుతున్నారు. చట్టప్రకారం ఒక్క వారం శెలవు తప్పా మిగిలిన జాతీయ మరియు పండగ శెలవులు, క్యాజువల్ శెలవులు అమలు చేయటం లేదు. మస్తరే దీనికి ఆధారం.

2009 జి.ఎ.ఎం.సి కౌన్సిల్ తీర్మానం, తేదీ 22-12-2022 సమ్మె సందర్భంగాను మరియు ఆనేక సందర్భాలలో శ్రీ జాయింట్ లేబర్ కమిషనర్, (విశాఖపట్నం) వారి వద్ద ఒప్పందం ప్రకారం మరియు గౌరవ కమిషనర్ (జివిఎంసి) మినిట్స్ ఒప్పందం ప్రకారం మరణించిన లేదా 60 సంవత్సరాలు దాటినా, దీర్ఘకారికంగా వృత్తి రీత్యా అనారోగ్యంతో డ్యూటీకి రాలేకపోయిన వారి బిడ్డలకు ఉపాది కల్పించాలన్న హక్కు ప్రకారం 482 మందిని స్క్రూట్నీ చేసిన వారిని తీసుకోకుండా బయటవారిని ఉద్యోగాలకు (బిట్ సొర్సింగ్) దరఖాస్తు చేసుకోమని గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గౌరవ కమిషనర్ గారు నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిని బట్టి దళితులపట్ల మరియు వృత్తి రీత్యా అనారోగ్యం పాలవుతున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం తీరు ఎట్లా వుందో అర్థమవుతోంది. ఏరిలో మరణాల రేట్ ఎక్కువగా వుంది. వీరు వృత్తి పరంగా ప్రమాదకరమైన వాయువులు, దుమ్ము, దూళి, నాక్కు క్రిములు పీల్చటం వలన ఊపిరితిత్తుల వ్యాదులు, కిడ్నీ, కాలేయం క్యాన్సర్, రక్తహీనత, ముఖ్యంగా మహిళల్లో మరింత ఎక్కువగా వున్నది. కావున కార్మికుల బిడ్డలనే తీసుకోవాలి.

కార్మికులు చనిపోయిన లేదా 60 సంవత్సరాలకు రిటైర్డ్ అయినా లేదా అనారోగ్యం వలన తొలగించినా ఎటువంటి రిటైర్డ్ మెంట్ సదుపాయాలు, గ్రాట్యూటీ సొకర్యాలు ఇచ్చుట లేదు. కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నారు.

సీటిసరఫరా విభాగంలో టర్న్ కాక్ / వాల్ ఆపరేటర్, ఎలక్ట్రికల్ హెల్పర్, ఫిట్టర్ హెల్పర్, స్కిల్డ్ పనులు చేస్తున్నారని వారికి ఎంఎ& యుడి జివో ఎంఎస్ నెం 151, 30ల ప్రకారం సెమిస్కిల్డ్ వేతనాలు అప్సాస్‌లో చేరనప్పుడు వేతనం 15,000 చెల్లించారు. తర్వాత జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్‌లోకి మార్చి రూ.15,000/-జీతాన్ని 14,190/-రూ.కి తగ్గించి అన్ స్కిల్డ్ లో పెట్టారు. దీనివలన జివో ఎంఎస్ 7 ప్రకారం సెమీస్కిల్డ్ వేతనం రూ. 18,500/- రూపాయలు బదులు పాత రూ.15,000/- రూపాయలు (అన్ స్కిల్డ్) చెల్లిస్తూ 1030 మందికి అన్యాయం జరిగింది. ఏరికి న్యాయం చేస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదు.

చెత్త తరలించే వాహన డ్రైవర్లు 214 మందికి రూ?18,500/%--% చెల్లిస్తూ అదే చెత్త తరలించే క్లాప్ వాహన డ్రైవర్లకు కాంట్రాక్టర్ (శ్రీ దుర్గా కనల్టెన్సి సర్వీసెస్) రూ?11,600/%--% మాత్రమే చెల్లిస్తుంటే ప్రధాన యజమాని అనగా జివీఎంసీ అధికారులు మరియు ప్రభుత్వం తమకు సంబంధం లేదంటున్నది. మధ్య దళారి, దోపిడీ లేకుండా చేయడానికి జివో ఎంఎస్ నెంబర్ 136ను తెస్తూ అప్సాస్ ను పెట్టిన ప్రభుత్వం శ్రమదోపిడి చేసే కాంట్రాక్టర్ ఎలా పెట్టుకో? వారందరినీ అప్సాస్ లో చేర్చి రూ.18,500/-వేతనం చెల్లించాలి.

సొలిడ్ వేస్ట్ హ్యాండ్లింగ్ చేస్తున్నారని, ప్రమాదకరమైన వాయువులు పీలుస్తున్నారని, క్లాప్ రిక్స్ ఉండని పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ రూ? 6000/- రూపాయలు చెల్లిస్తున్నారు. అదే చెత్త (హ్యాండ్లింగ్)ను డంపింగ్ యార్డ్ లకు ఇంటింటి నుండి చెత్త సేకరించి రవాణా చేస్తున్న డ్రైవర్లకు చెల్లించలేదు. ఫాగింగ్, పిచ్ కారి, మలేరియా, చికన్‌గునియా, డెంగ్యూ కేసులకు అటెండ్ అయ్యే మలేరియా కార్మికులకు క్లాప్ రిక్స్ ఉన్నదని, యుజిడి కార్మికులకు లైఫ్ రిక్స్ ఉన్నదని, గబ్బు కంపుకొట్టే కుళ్ళిన్న పట్టడం, పశువుల పట్టడం, పాములు పట్టడం, పందులు మాటిగో చేస్తున్న వెటర్నరీ డిపార్ట్మెంట్ కార్మికులకు క్లాప్ రిక్స్ ఉండని ఏరికి ఓహోహో అర్థులని గౌరవ సిడిఎమ్ గారు ప్రభుత్వానికి సిఫార్సు చేసినా కూడా అమలు చేయలేదు.

విశాఖ నగరం మహానగరం అయింది. అనకాపల్లి, భీమిలి మరియు గాజువాక మున్సిపాలిటీలు మరియు 42 గ్రామ పంచాయతీలు విలీయంతో 4లక్షల జనాభా, 110 చ? కి.మీ?ల వైశాల్యం ఉన్న జివీఎంసి నేడు 24 లక్షల జనాభా మరియు 627 చ?కి.మీ?ల వైశాల్యం పెరిగింది కానీ సిబ్బంది పెరగలేదు. క్యాడర్ స్ట్రేంత్ పర్మినెంట్

ఉద్యోగులు 4459నుండి 2551 తగ్గిపోయారు. 5025 మంది పారిశుధ్యం చేసే కార్మికులను జివీఎంసి ఇతర డిపార్ట్ మెంట్‌లకు పంపడంవలన మరియు క్లాప్ వాహనాలు 678కి ఇద్దరు చొప్పున పంపడంవలన, చనిపోయిన, రిటైర్ అయిన అవుట్ సోర్సింగ్ కార్మికులు తగ్గగా కేవలం 2062మంది మాత్రమే మిగిలారు. వీరు 12,845 చ.కి.మీ.ల రోడ్డు మరియు కాలువలను శుభ్రం చేస్తున్నారంటే, పారిశుధ్య కార్మికులపై విపరీతమైన పని ఒత్తుడి, వేదింపులు

ఉన్నాయో అర్థమౌతున్నది. బీచ్ క్లీనింగ్‌కు 26వేలమంది వాలంటీర్లు ఒకరోజులో కేవలం 23 కిమీ శుభ్రంచేస్తే12,845 చ.కి.మీ రోడ్డు మరియు కాలువలు శుభ్రం చేయడానికి కేవలం 2062మంది ఇంతపెద్ద మహా నగరానికి ఈ కార్మికులు ఏలా సరిపోతారు?

లైంగిక వేధింపుల నిరోధక కమిటి వేయాలని చట్టం మరియు ఉత్తర్వులు ఉన్నా సరే ఇంతవరకు వేయలేదు. క్రామిక మహిళలకు క్రేచ్ మరియు రిక్రియేషన్ క్లబ్ పెడతామని చెప్పి ఇంతవరకు పెట్టలేదు. ఉద్యోగులందరికి కోవిడ్ వరకు ఉండే క్యాంటీన్ మూసివేసారు. కోవిడ్ పోయిన తెరవలేదు.

కాల్ మని వడ్డీ వ్యాపారుల వేధింపులు లేకుండా ఉండేందుకు కాంట్రాక్టు వర్కర్స్ తో కోపరేటివ్ క్రెడిట్ & థ్రిఫ్ట్ సొసైటీని పెట్టాం. సేమెంట్ ఆఫ్ వేజ్ చట్టం, ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం రికవరీలు చేస్తామని అంగీకరించిన జివీఎంసి యాజమాన్యం వారు పర్మినెంట్ ఉద్యోగులకే అవకాశం ఇచ్చారు. కానీ ఇంతవరకు పారిశుధ్యం మరియు ఇతర కార్మికులకు అప్సాస్ ద్వారా ఇవ్వకుండా సంక్రేమం మరిచింది.

9వ పిఆర్సి సందర్భంగా కాంట్రాక్ట్ / అవుట్ సొర్సింగ్ కార్మికులకు పిఆర్సి వేతనం 6700/- మరియు మధ్యంతరభృతి చెల్లించింది. 10వ పిఆర్సీలో డిఎతో కూడిన కేటగిరి వేతనాలు చెల్లించాలని జిఓఆర్‌టి నెం.1615 ను 2013లో రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది. అయినా గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు రాజ్యంగం కల్పించిన ఆర్టికల్ 14 మరియు 15 క్రింద సమానత్వం, 21 క్రింద గౌరవంగా జివించుటకు ఒకేరహస్తో విధులు నిర్వహిస్తున్న పెర్మనెంట్ ఉద్యోగులకు చెల్లిస్తున్న వేతనాలు అదే విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు,అవుట్ సొర్సింగ్, టెంపరరీ కార్మికులకు (అదే వేతనాలు, సొకర్యాలు కల్పించాలని పార్లమెంట్ కూడా చట్టం చేసింది) కనీసం క్లాస్-4 వేతనాలు చెల్లించకుండా శ్రమదోపిడికి కార్మికులు గురిఅవుతున్నారు.

సమానవేతనాలు చెల్లించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్యురిటిపిటిషన్ నెం 18846/2018 తెలంగాణా హైకోర్టు రిటిపిటిషన్ నెం 47675/2018, ఎపి హైకోర్టు బాలర్ కార్మికులకు (జివిఎంసి) రిట్ పిటిషన్కి 25434/2020 తీర్పులు ఇచ్చిన అమలు చేయలేదు.

పబ్లిక్‌హెల్త్ కార్మికులతో గౌ.కమిషనర్ ఒప్పందం 32అంశాలు మరియు ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలపై 31 అంశాలపై జరిగిన ఒప్పంద అంశాలను వెంటనే అమలు చేయలేదు. అమలు చేయాలి.

కావున ఒక పారిశుధ్య కార్మికుడు 8 గంటలలో ఎంతపని చేయాలి? అన్నదాన్ని శాస్త్రీయంగాను, ఆరోగ్యపరిస్థితి, వృత్తిపరమైన రుగ్మతలు దృష్ట్యా ఏస్‌పాయింట్ నిర్ణయించాలి. నగర విస్తీర్ణం, జనాభా, ఇళ్లసంఖ్య బట్టి సిబ్బంది ఎంత

ఉండాలో నిర్ణయించి సిబ్బందిని పెంచాలి. మరణించిన, రిటైర్డ్ అయిన ఖాళీలను (482)ను కార్మికుల బిడ్డలతోనే నింపుతామన్న అధికారుల హామీ అమలు చేయాలి. నీటి సరఫరా ఇంజినీరింగ్ మరియు ఇతర విభాగాల్లోని కార్మికుల ఖాళీలను కార్మికుల బిడ్డలనే తీసుకోవాలి. టర్న్‌కాక్, ఎలక్ట్రికల్ హెల్పర్స్, ఫిట్టర్ హెల్పర్స్‌కు సెమిస్కిల్డ్ వేతనం 18,500/- చెల్లించాలి. ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి. క్లాప్ వాహన డ్రైవర్లకు జివో నెం. 7 ప్రకారం రూ.18,500/- చెల్లించాలి. కాంట్రాక్టును తొలగించి అప్సాస్‌లో కార్మికులను నమోదు చేయించాలి. క్లాప్ వాహనాలకు లోడర్స్‌ను వెంటనే రిక్రూట్‌మెంట్ చేసుకోవాలి. లేదంటే గతంలో పలె వారు రోడ్డు,డ్రైన్స్ కొరకు తేది : 01-01-2023నుండి నిలిపివేస్తాం. పారిశుధ్య నిర్వహణ గాను సాంక్షన్ పోస్టులు 5025 మంది పారిశుధ్యం చేయవలసినవే. పారిశుధ్య అవుట్‌సోర్సింగ్ పేరుతో ఇతర విభాగాల్లో పనిచేసేవారిని ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ నిలుపుదల చేసి చెత్త హాండ్లింగ్ చేసు వాహన డ్రైవర్లులకు, లైఫ్ రిస్కు ఉన్నటువంటి యుజిడి, మలేరియా, వెటర్నరీలకు చెల్లించాలి. తేదీ 9-01-2023లోగా పై డిమాండ్‌లు పరిష్కరించకపోతే 9-01-2023 తేదిన నీటి సరఫరా కార్మికులతో సహా ఒక రోజు టోకెన్ సమ్మె నిర్వహిస్తాం. పండగ తరువాత ఏ రోజు నుండి అయినా నివరధిక సమ్మెలోకి వెళ్ళ తామని తమకు ముందుగా తెలియజేస్తున్నాం.

ఈ రోజు జివియంసి కమిషనర్ రాజాబాబు సమ్మె నోటీసు ఇచ్చిన జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు(సిఐటియు) గౌ? అధ్యక్షులు పి. వెంకటరెడ్డి, అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి యు.రాజు డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.వి.ప్రసాదరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గొలగాని అప్పారావు, ఇ.ఆదినారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రత్నం, కార్యదర్శులు జె.నాయుడు, అనిల్ క్యాబ్ డ్రైవర్, రాజు వాటర్ సెప్లయ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది ఆర్థిక మాంద్యం..?

రేట్ల పెంపు మూలంగా వచ్చే ఏడాది ఆర్థికమాంద్యం తప్పదని సీఈబీఆర్ తెలిపింది.ప్రపంచం వచ్చే ఏడాది ఆర్థిక మాంద్యం లోకి జారుకుంటుందని 'సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ బిజినెస్ రీసెర్చ్' తెలిపింది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు తీసుకుంటున్న చర్యలు రుణాలను మరింత భారం చేస్తున్నాయని పేర్కొంది. దీంతో చాలా దేశాల ఆర్థిక వృద్ధి వచ్చే సంవత్సరం క్షీణిస్తుందని అంచనా వేసింది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2022లో 100 ట్రిలియన్ డాలర్ల మైలురాయిని దాటిందని CEBR తెలిపింది. కానీ, పెరుగుతున్న ధరల్లు అదుపు చేసేందుకు చేపడుతున్న చర్యల వల్ల 2023లో వృద్ధి ఆగిపోతుందని వివరించింది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు ఇంకా ఫలించలేదని పేర్కొంది. ఆర్థికంగా కొంత మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చినా.. 2023లోనూ రేట్లు పెంపు కొనసాగుతుందని అంచనా వేసింది. ధరల్లు అందుబాటు స్థాయిలోకి తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలకు రానున్న కొన్నేళ్ల పాటు బలహీన వృద్ధిరేటు రూపంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపింది.

సీఈబీఆర్ నివేదికలో మరిన్ని ముఖ్యాంశాలు..

అమెరికాను దాటేసి చైనా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవడానికి 2036 వరకు వేచి చూడాల్సిందే. గతంలో అంచనా వేసిన దాని కంటే ఇది ఆరేళ్లు ఆలస్యం. జీరో కొవిడ్ విధానం, పాశ్చాత్య దేశాలతో వాణిజ్య వివాదాలు చైనా ఆర్థిక వ్యవస్థ విస్తరణకు అడ్డంకిగా మారాయి. ఒకవేళ తైవాన్ ఆక్రమణ వంటి చర్యలకు చైనా దిగితే.. అది మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

రష్యా- ఉక్రెయిన్ యుద్ధం వల్ల పచ్చిన ఇబ్బందులతో పోలిస్తే చైనా, పాశ్చాత్య దేశాల మధ్య వాణిజ్య యుద్ధ పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఫలితంగా ధరలు విపరీతంగా పెరిగి మాంద్యం మరింత బలంగా ఉంటుంది. ఇదే జరిగితే చైనాకూ తీవ్ర నష్టం తప్పదు. ఆర్థికంగా అగ్రరాజ్యంగా నిలవాలనుకుంటున్న ఆ దేశ ఆశలు అవిరయ్యే అవకాశం ఉంది.

ప్రపంచంలో మూడో 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ 2035 నాటికి అవతరిస్తుంది. 2032 కల్లా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది.

వచ్చే 15 ఏళ్ల పాటు యూకే ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, ఫ్రాన్స్ ఏడో స్థానంలో కొనసాగుతుంది. బ్రిటన్‌లో విధానాల రూపకల్పన, దూరదృష్టిలో లోపాలున్నాయి. ఫలితంగా.. ఇతర ఐరోపా దేశాలతో పోలిస్తే వేగంగా వృద్ధి చెందుతున్న బ్రిటన్.. ఆ స్థానాన్ని కోల్పోతుంది.

యావత్తు ప్రపంచం స్వచ్ఛ ఇంధనం దిశగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో సహజ వనరులు అధికంగా ఉన్న వర్తమాన దేశాలు వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తాయి.

80,000 డాలర్ల తలసరి జీడీపీని సాధించడానికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇంకా చాలా దూరంలో ఉంది. మరోవైపు పారిశ్రామికీకరణకు ముందు నాటి 1.5 డిగ్రీల భూతాప లక్ష్యాన్ని చేరుకోవడానికి దేశాలు ఇంకా చాలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

పంచాంగం

మంగళవారం 27-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : శు. పంచమి రా. 10.57
నక్షత్రం : ధనిష్ఠ మ. 02.31
వర్జ్యం : రా. 09.12 ల 10.41

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

(మొదటి పేజీ తరువాయిలు)

ఏపీలో భూముల రి-సర్వేపై అంతిమ సమీక్ష

రాష్ట్రవైపై సీఎంకు అధికారులు వివరాలందించారు. దీంతో సర్వేల్లో ఉత్పత్తి వేగం పెంచాలని సీఎం కోరారు. సమగ్ర భూసర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. భూగర్భ గనులుశాఖ అధికారులు సర్వే రాళ్ల ఉత్పత్తి పెరిగేలా అదనపు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మార్చి కల్లా సర్వేకు అవసరమైన రాళ్ల సిద్ధంగా ఉంచుతామని అధికారులు తెలిపారు. ఇందుకోసం అవసరమైన ప్రొడక్షన్ కెపాసిటీని మైనింగ్ శాఖ పెంచుకోవాలని సీఎం సూచించారు. ఇందులో ఎలాంటి జాప్యానికి తావుండరాదన్నారు.

ఎన్నికలపై బీజేపీ అంతర్గత సర్వే

కూటమితో పొత్తు విడిపోయిన నేపథ్యంలో పలుచోట్ల ఇబ్బందులు తప్పవం లేదు. బీహార్, పశ్చిమ బెంగాల్, జార?ండ్, ఒడిశా, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈసారి బీజేపీ ఎంపీ సీట్లు ఎక్కువగా కోల్పోవచ్చన్న ప్రచారం సాగుతోంది. అలాగే మహారాష్ట్రలో 11, బీహార్ 10, ఉత్తరప్రదేశ్ 10, అస్సాం 5, తెలంగాణ ఐదు, పంజాబ్ మూడు స్థానాలు ఈ జాబితాలో ఉన్నాయి. త్రిపుర, డామన్ మరియు డయ్యూ, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌లలోనూ వీటిలో ఒక్కొక్కటి ఉన్నాయి.

జమ్మూ కాశ్మీర్‌లో చైనా, పాక్‌ల భారీ ఉగ్రకుట్ర భగ్నం

ఆజయ్ చంద్ర పురియా వెల్లడించారు. ఎక్కడికక్కడ ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెట్టినట్టు ఆయన వివరించారు.

గతేడాది కూడా ఇదే సెక్టార్ లో ముగ్గురు ఉగ్రమూక హతం.. భారీ ఆయుధాలు స్వాధీనం 2021 లోనూ ఇదే సెక్టార్ లో జమ్మూ కాశ్మీర్ లో భారత భద్రతా దళాలు ఓ భారీ ఉగ్రదాడిని విఫలం చేశాయి. జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖపై ఉన్న యురీ సమీపంలోని రాంపూర్ సెక్టార్‌లో భారీగా ఉగ్రవాదుల చొరబాట్లు జరుగుతున్నాయన్న సమాచారంతో సెర్చ్ ఆపరేషన్ కొనసాగించి భారత సైన్యం ముగ్గురు పాకిస్థాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో భారీ ఉగ్రదాడి విఫలమైంది. వారి వద్ద నుండి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. అప్పుడు ఆపరేషన్‌లో మరణించిన ఉగ్రవాదుల నుండి భారత సైన్యం 5 ఏ కె-47 లు, 8 ఏస్వేల్‌లు మరియు 70 హ్యాండ్ గ్రెనేడ్లను స్వాధీనం చేసుకుంది. మళ్ళీ ఇప్పుడు మరోమారు భారీ ఆయుధాల డంప్ ను స్వాధీనం చేసుకుని ఉగ్రవాదుల భారీ కుట్రను భగ్నం చేసింది.

విశాఖలో 9రాష్ట్ల విలువ చేసే గంజాయి ధ్వంసం చేసిన పోలీసులు

గంజాయి ని ఢిల్లీ ఉత్తరప్రదేశ్ ముంబాయి తమిళనాడు నుంచి ఇక్కడికి వచ్చి తరలిస్తున్నారన్నారు.

గత కొద్ది రోజులుగా అంతరాష్ట్ర ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని,రాబోయే రోజుల్లో మరింత నిఘా పెట్టి ఎక్కడ నుంచి సప్లై వస్తుంది,ఎక్కడికి వెళ్తుంది అనే విషయంపై వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నెలాఖరులోగా ఇకెవైసి చేయించు కోవాలి

విజయనగరం: పి.ఎం.కిసాన్ పథకం కింద వచ్చే జనవరి నెలలో విడుదల చేసే ప్రోత్సాహక మొత్తాలు రూ.2,000 పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఇకేవైసి చేయించుకోవలసి వుంటుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ సూర్యకుమారి తెలిపారు. రైతులు ఇకేవైసి చేయించుకొనేందుకు ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు వుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ నమోదు చేయించుకోని రైతులు వెంటనే తమ గ్రామంలోని రైతుభరోసా కేంద్రానికి వెళ్లి తమ వివరాలతో ఇకేవైసి నమోదు చేయించుకోవడం ద్వారా పి.ఎం. కిసాన్ పథకం ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. జిల్లాలో విజయనగరం రూరల్, భోగాపురం, గరివిడి, పూసపాటి రేగ, గుర్ల, నెల్లిమర్ల, పేరాడ, కొత్తవలస, చీపురుపల్లి, డెంకాడ, రామభద్రపురం, రాజాం తదితర 12 మండలాల్లో సుమారు 60 వేల మంది రైతులు ఇంకా ఇకేవైసి చేయించుకోవాల్సి వుందన్నారు. జిల్లాలో 2.48 లక్షల మంది రైతులకు గాను 1.67 లక్షల మంది రైతులు మాత్రమే ఇప్పటి వరకూ ఇకెవైసి చేయించు కున్నట్టు తెలిపారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 27-12-2022

వ్యామోహం

ఒక సాధువు నడిచి వెళుతూ అలసటగా ఉంటే ఒక చెట్టు కింద కూర్చున్నాడు..

ఎదురుగా వున్న ఇంట్లోని గృహస్తుడు ఆయన్ని చూసి తమ ఇంట్లోకి వచ్చి కొంచెం సేపు విశ్రాంతి తీసుకోమని కోరాడు.లి

సాధువుకి మంచి భోజనం పెట్టి, చీకటి పడింది కదా ఈ పూటకి ఇక్కడే వుండమని కోరాడు ఆ ఇంటి యజమాని.

మాటల్లో తన కష్టసుఖాలు ముచ్చటిస్తూ, యజమాని, " ఏమిటో నండీ ! సంసారంలో సుఖం లేదండీ..మీజీవితమే హాయి !! అన్నాడు.

వెంటనే ఆ సాధువు " అయితే నా వెంట రా ! నీకు మోక్ష మార్గం చూపిస్తాను " అన్నాడు.

యజమాని కంగారుపడుతూ.

" అలా ఎలా కుదురుతుంది ??

పిల్లలు చిన్నవాళ్ళు.. వాళ్ళను పెంచి పెద్ద చేయాలి కదా !!" అన్నాడు.

సాధువు మాట్లాడలేదు. కొన్ని సంవత్సరాలు గడిచాయి.

ఆ సాధువు మరల అదే మార్గంలో వస్తూ ఆ ఇంటిని చూసి ఆగాడు. ఆయన్ని చూసి యజమాని సాదరంగా ఆహ్వానించి, అతిథి మర్యాదలు చేశాడు.మాటలలో సాధువు అన్నాడు, " పిల్లలు పెద్దవాళ్లు అయ్యారు కదా నా వెంట రా! నీకు మోక్ష మార్గం చూపిస్తాను " యజమాని తడబడుతూ " ఇప్పుడే కాదు స్వామీ ! పిల్లలు స్థిరపడాలి...

వాళ్ళ పెళ్ళిళ్ళు చేయాలి ....." అన్నాడు.

ఇంకా కొన్ని సంవత్సరాలు గడిచాయి. సాధువు మళ్లీ అదే.... యజమాని ఆతిథ్యం... సాధువు అదే మాట ..... యజమాని జవాబు కొంచెం విసుగ్గా.." పిల్లలకి డబ్బు విలువ తెలియదు.. అందుకని నేను దాచినంతా ఆ చెట్టు కింద పాతిపెట్టాను..వీలు చూసుకుని చెబుతాను. ఒక పెద్ద ఇల్లు కట్టాలి.. మీలాగా నాకు ఎలా కుదురుతుంది " అన్నాడు..

ఇంకా కొన్ని సంవత్సరాలు గడిచాయి.

సాధువు మళ్లీ అదే మార్గంలో వస్తూ ఆ ఇంటి వంక చూడకుండా వెళ్ళి పోతుండగా ఆ యజమాని కొడుకు గమనించి ఆహ్వానించాడు.

అతను తమ తండ్రి మరణించాడని చెప్పాడు.. సాధువు కి కొంచెం బాధనిపించింది.

అతిథ్యం స్వీకరించి బయటికి వచ్చాడు.. చెట్టు కింద ఒక కుక్క కూర్చుని వుంది యజమాని అనుమానంగా దాని వంక చూశాడు.

సందేహంలేదు యజమాని కుక్కగా పుట్టాడు.. సాధువు మంత్రజలం దాని మీద జల్లి , " ఏమిటి నీ పిచ్చి మోహం గా పుట్టి ఇంటికి కాపలా కాస్తున్నావా ?? నా వెంట రా.. నీకు మోక్ష మార్గం చూపిస్తాను "

అన్నాడు.. యజమాని " ఆ మాట మాత్రం వినలేను..

ఎందుకంటే నేను డబ్బు ఇక్కడ దాచిన సంగతి పిల్లలకి చెప్పలేదు ఎవరూ దోచుకోకుండా చూడాల్సిన బాధ్యత నాదే కదా " అన్నాడు.

మళ్ళీ కొన్నాళ్ళకి సాధువు ఆ దారిన వస్తూ ఆ ఇంటి వైపు చూశాడు . కుక్క కనపడలేదు పక్కవారిని అడిగితే అది పోయిందని చెప్పారు.అయినా సాధువు అనుమానంగా చుట్టూ చూస్తుంటే చెట్టు కింద ఒక పాము కనిపించింది.. పరీక్షగా చూసాడు ఖచ్చితంగా ఆ యజమాని మళ్ళీ ?? గా...

మంత్రజలం చల్లి, " ఇంకా ఈ ఇంటిని వదిలి వెళ్ళవా ?

నాతో..... ..." అన్నాడు

ఆ ఒక్క మాట మాత్రం అనకండి. నా సొమ్ము పిల్లలకి కాకుండా ఇతరులకి దక్కనీయకుండా చూడాలి కదా అన్నాడు దీనంగా..

సాధువు వెంటనే అతని ఇంట్లోకి వెళ్లి , అతని కొడుకులతో " మీ నాన్న ఆ చెట్టు కింద దాచిపెట్టాడు. కానీ జాగ్రత్త! అక్కడ పాము ఉంది " అన్నాడు.అనగానే కొడుకులు ఎగిరి గంతేసి,, కర్రలు తీసుకుని బయలుదేరారు. తన కొడుకులే తనను కర్రలతో చావగొడుతుంటే అతను దీనంగా సాధువు వంక చూశాడు.

కానీ అప్పటికే చాలా ఆలస్యమైంది.

నీతి: గృహస్థాశ్రమం లో బాధ్యతలు తప్పవు కాని మోహబంధాలు ఎంత గట్టిగా మనం కట్టేసుకోవాలి అనే వివేకం చాలా అవసరం.

ఇహమే కాదు పరం గురించి కూడా మనం తప్పనిసరిగా ఆలోచించాలి.

పర్యావరణ పరిరక్షణకు దేశవ్యాప్తంగా సైకిల్ యాత్ర

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రకృతి పర్యావరణం పరిరక్షణకై లక్ష్యముగా ఉత్తర ప్రదేశ్ ఇటావా నగరం నుండి 60 వేల కిలోమీటర్లు సైకిల్ యాత్రలో భాగంగా సోమవారం 82వ రోజుకి 5,500 కిలోమీటర్లు పూర్తిచేసుకుని అనకాపల్లి చేరుకున్నారు, మొదటిగా కన్యాకుమారి, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, చేరుకున్న వారిని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర స్వయంసేవక్,ఎబివి క్షేత్ర ప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు, అనకాపల్లి చేరుకున్న ఆయనకు వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల దర్శనం అనంతరం రింగురోడ్డు డిగ్రీ కాలేజిలో స్టూడెంట్స్ తో వారు మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణం పరిరక్షణకై నడుం బిగించాలని, చెట్లు పంచకం, సేంద్రియం వ్యవసాయం, ప్లాస్టిక్ నిషేధం, తదితర అంశాలపై ప్రస్తావిస్తూ పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు, 2 సంవత్సరాల్లో దేశంలో అన్ని రాష్ట్రాలు కలుస్తూ భూపాల్ లో ఈ యాత్ర ముగిస్తానన్నారు, ప్రతిరోజు 60 నుండి 100 కి.మీ ప్రయాణం సాగిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కొణతాల అప్పలరాజు , గోకవరం శ్రీరాములు , ముత్తా ఈశ్వరరావు , మద్దాల కుర్మారావు , ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , ఆలూరు కొండబాబు , ఎంజేపి కొండలరావుతదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు నెం. WAT_REPL_TIB_CIB_KRPU

పని పేరు: వాల్తేరు డివిజన్ నందు (1) చీపురుపల్లి & పార్వతీపురం టౌన్ వద్ద రైలు సమాచార ప్రదర్శన బోర్డుల రీప్లేస్‌మెంట్ (2) కొత్తవలస వద్ద రైలు సమాచార ప్రదర్శన బోర్డులు మరియు కోచ్ రైజెస్ ప్రదర్శన బోర్డుల రీప్లేస్‌మెంట్, (3) దాబుసోడి, పాండురూరు, అలారు స్టేషను వద్ద PC ఆధారిత అనౌన్స్‌మెంట్ రీప్లేస్‌మెంట్ & (4) కొత్తవలస జంక్షన్, చీపురుపల్లి, నౌపడ జంక్షన్, స్టేషను వద్ద కోచ్ రైజెస్ ప్రదర్శన బోర్డుల పునర్మాణ చేయుట. వాల్తేరు డివిజన్ నందు (1) చీపురుపల్లి, పార్వతీపురం టౌన్ వద్ద రైలు సమాచార ప్రదర్శన బోర్డుల (2) కొరాపుట్ వద్ద రైలు సమాచార ప్రదర్శన బోర్డుల మరియు కోచ్ రైజెస్ ప్రదర్శన బోర్డుల, (3) దాబుసోడి, పాండురూరు, తీగాల, స్టేషను వద్ద PC ఆధారిత అనౌన్స్‌మెంట్, (4) కొత్తవలస జంక్షన్, చీపురుపల్లి, నౌపడ జంక్షన్, స్టేషను వద్ద కోచ్ రైజెస్ ప్రదర్శన బోర్డుల 7 సంవత్సరాల కాలంలకు సమగ్ర బాధ్యత కల్పించుట.

స్థూలిత విలువ: ₹3,15,03,263/-, బయానా: ₹3,07,500/-, పని పూర్తి చేయు కాలం: 108 పనులు, ఆపరే చెల్లుబాటు (రోజులు): 60.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 30.12.2022.

టెండరు మూసివేసిన తేదీ మరియు సమయం: 13.01.2023: 1730 గంటలకు

ఈ టెండర్లు కొనుట మరియుటెండర్ తర్వాత జరుపబడునందున మరియు పైన పేర్కొన్న బిడ్డు మొత్తంలో ఆపరే లందనదాని తుల్యమైనవి.

ఈ-టెండరు డాక్యుమెంట్లుతోటుకు పూర్తి వివరములు లభించు వెబ్ సైట్ http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-851/N/22-23

ఘనంగా వంగవీటి మోహనరంగా 34 వ వర్ధంతి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ సామాజిక భవనం వద్ద స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 34 వర్ధంతి సందర్భంగా సోమవారం మధ్యాహ్నం సహపంక్తి భోజనాల చాపకూడు కార్యక్రమాన్ని విశాఖ నగర కాపు యువసేన అధ్యక్షులు సేనాపతి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు అక్క ర మా ని వెంకట్రావు పాల్గొని వంగవీటి మోహన్ రం గా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలు గురించి మాట్లాడారు. 10 వ వార్డు వైసిపి ఇంచార్జ్, పలు సామాజిక వర్గ నాయకులు జగ్గు పిల్ల అప్పలరాజు, చిన్న పిల్ల అప్పల రెడ్డి, దళిత నాయకులు పెద్దాడ రమణ, అలమండ రమణ, స్థానిక మహిళలు నివాళులర్పించి చాపకుడు సహపంక్తి భోజనాల ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల తొలగింపుతో పేదవాడు కడుపు కొడుతున్న జగన్



కాకినాడ, (విశాఖ సమాచారమ్): అర్హులైన లబ్ధిదారుల పెన్షన్ల తొలగింపుతో జగన్ రెడ్డి ప్రభుత్వం పేదవాడు కడుపు కొడుతుందని, జగన్ సర్కార్ కొత్త నిర్ణయాలతో పెన్షనర్‌దారుల జీవితాలతో ఆడుకుంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. అర్హుల అయిన పింఛలను తొలగింపుతో లబ్ధిదారులతో కలిసి స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి సర్కార్ పింఛన్ పొందుతున్న లబ్ధిదారులకు కొత్త ఏడాది కానుకగా పింఛన్లు తొలగిస్తూ షాక్ ఇస్తుందని, రకరకాల నిబంధనలతో కోతలు, వాతలు పెడుతోందని, సచివాలయం సిబ్బందితో నోటీసులు ఇప్పిస్తున్నారని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయ్యాలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికీ 2,000 రూ. పెన్షన్లు అందచేయడం జరిగిందని, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం నేడు అసమర్థ నిర్ణయాలతో వాటిని తొలగిస్తున్నారని, జగన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే ఏడాది నుంచి ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ రూ. 2500 ను 250 పెంచి మొత్తం రూ. 2750 ఇవ్వాల్సి ఉందని, దాని వల్ల ప్రభుత్వంపై భారం పడనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో పెన్షన్‌లను తప్పించేందుకు నిర్ణయం తీసుకుంటే, 1000 చ.అ స్థలం ఉందని, కరెంటు బిల్లు 300 యూనిట్లు పైబడిందని, తదితర పలు కారణాలు చూపి పెన్షన్ తొలగించడానికి నోటీసులు అందించారని, పెన్షన్‌దారులకు జీవనోపాధి అయిన పెన్షన్ సొమ్మును దూరం చేయాలని కోవడం జగన్ రెడ్డికి సరైన విధానం కాదని, గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అర్హుల్కైన వారందరికీ పెన్షన్ పథకాన్ని వర్తింప చేశామని, కానీ జగన్ సర్కార్ పెన్షన్ అర్హుల జాబితాలో కోత పెట్టి వారి కళ్లల్లో కన్నీళ్లు రప్పిస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ పథకానికి సంబంధించి పెట్టిన వింత నిబంధనలు వెంటనే ఉప సంహరించుకుని అర్హులందరికీ పెన్షన్ ఇవ్వాలని కొండబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత రమేష్, సికోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ, మూగు రాజు, ఎరుపెల్లి రాము, చింతలపూడి రవి, కోడూరు కుమారస్వామి, అమలకంటి బలరాం, పొంగా బుజ్జి, పాలిపల్లి జగన్, నెల్లి రమణ, వానపల్లి పాలీస్, ఆరదాడి శివ, గొరుసు దుర్గారావు, గుమ్మల్ల చిన్న, తదితరులు పాల్గొన్నారు.

వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం త్రిరంగ కాలనీ లో బోరు వాటర్ కలుషితం అవ్వడాన్ని కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పరిశీలించి ప్రత్యేక దృష్టి సారించారు. తక్షణమే నీటి సరఫరా విభాగం వారికి తెలియపరచి దాని యొక్క శాంపిల్స్ ను ల్యాబ్ టెస్టింగ్ కు పంపించమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సానిటరీ సిబ్బంది మరియు మలేరియా సిబ్బంది ,చలపరెడ్డి రామారావు బి అప్పారావు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క లబ్ధిదారుల కుటుంబం వద్దకే సంక్షేమ పథకాలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రజా సంక్షేమ ప్రభుత్వం మనది ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.డికే పట్టం సచివాలయం పరిధిలో రెండవ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను నేరుగా వారి గడపల వద్దన కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను తెలిపి, వారికి గల సమస్యలను పరిష్కరిస్తూ సీఎం వైఎస్ జగన్ ని దీవించమని కోరుతూ ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం రూరల్: మండల పరిధిలో గల డికే పట్టం సచివాలయం పరిధిలో కొనవానివలస గోచేళ్ళ గ్రామాలలో సోమవారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజున చేపట్టి గ్రామాలలో గల ప్రతీ ఒక్కరి ఇంట గడపల వద్దనే ప్రజలను నేరుగా కలుసుకోవడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామం ఎంపీటీసీ సభ్యులు వాటిక సత్యవతి, సర్పంచ్ ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గ్రామ వైసీపీ నాయకులు గణేష్, మజ్జి కృష్ణ, సుందరరావు, సన్యాసి నాయుడు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుతో కలిసి గ్రామంలో గల పెద్ద వీది వద్దనుంచి ప్రారంభించి మిగతా వీదులు మీదుగా గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రతీ ఒక్కరూ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు మీ అందరి ఆశీర్వాదములు కావాలి అని ఎమ్మెల్యే ప్రజలను కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి వైర్ పర్సన్ ఏం భాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, వైస్ చైర్మన్ సిద్ద జగన్నాధ రావు, అత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బి రవి కుమార్, జి శంకర్రావు, పి సూరి బాబు, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, భరీం, ఎస్ శ్రీరాములు నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఏం సత్యం నాయుడు, బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, వి గురురాజు, బి రామకృష్ణ, వై ప్రకాష్, ఎస్ రాజారావు, సిహెచ్ శివాజి, కే సత్యన్నారాయణ, టి రవికుమార్, బి త్రినాథ, స్కూల్ కమిటీ చైర్మన్ పి శ్రీనివాసరావు, ఏ రామకృష్ణ, మండల అధికారులు ఎంపిడిఓ, ఏంఆర్ఓ, ఏటి, ఏసిఓ, ఏపీఎం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డైట్ కళాశాలకు ఏ ఐ సి టీ ఈ - ఎడ్యుస్కిల్స్ అవార్డ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కి భారత సాంకేతిక విద్య కౌన్సిల్ మరియు ఎడ్యు స్కిల్స్ సంయుక్తముగా నిర్వహించిన వార్షిక ర్యాంకింగ్ 2021 - 2022 .ను కైవసం చేసుకోవడం ఆనందదాయకమని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అన్నారు.ఏ ఐ సి టీఈ అండ్ ఎడ్యు స్కిల్ ఇంటెర్నష్ లో డైట్ ఇంజనీరింగ్ విద్యార్థులు అధ్యాపకులు ఎక్కువగా ఉత్తర్యులైన సందర్భమున డైట్ కు 31 ఆల్ ఇండియా ర్యాంకింగ్ పొందినది అని తెలిపారు .దీనికి అనుగుణముగా 2022 -2023 సంవత్సరానికి కూడా ఎప్పటికి డైట్ కళాశాల 21 వ ర్యాంకింగ్ లో ఉందని తెలిపారు . ఈదివిధముగా ఎడ్యు కనెక్ట్ నైపుణ్య కోర్స్ ల ద్వారా ప్రోత్సహించిన కళాశాల ఏసిసిపాల్ డాక్టర్ చల్లా నర్సింహం కు" ప్రిన్సిపాల్ ఎక్సలెన్స్ అవార్డు 2022 "ను సాధించినందుకు ప్రిన్సిపాల్ కు మరియు అధ్యాపకులకు చైర్మన్ అభినందించారు . దీని వలన విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవకాశాలు కలిగిందని తెలిపారు . విద్యార్థులకు చదువు పూర్తయిన తరువాత పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలను ఈ ఇంటెర్నష్ ప్రోగ్రాం లో విద్యార్థి నేర్చుకోగల్గుతున్నారని త ద్వారా ఉపాధి అవకాశాలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు.

బిహార్‌లో నలుగురు విదేశీయులకు కరోనా

చైనాలో కరోనా విజృంభిస్తోంది. పలు దేశాల్లో కేసులు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో విదేశాల నుంచి భారతకు వచ్చే వారిలో కొవిడ్ కేసులు బయటపడుతున్నాయి. పట్నా: ప్రపంచవ్యాప్తంగా మళ్లీ కొవిడ్-19 భయాలు చుట్టుముట్టిన వేళ.. మరోవార్త కలవరం పుట్టిస్తోంది. బిహార్‌లో నలుగురు విదేశీయులకు కరోనా సోకినట్లు తేలింది. గయ విమానాశ్రయంలో నిర్వహించిన ఆర్టీపీసీఆర్ పరీక్షల్లో వారికి పాజిటివ్‌గా తేలింది. దాంతో ఉలిక్కిపడిన వైద్య శాఖ వెంటనే అప్రమత్తమైంది.

బౌద్ధ గురువు దలైలామా నెల రోజుల పాటు బోధ్‌గయలో ఉండనుండటంతో.. అయన్ను కలిసేందుకు విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆ ప్రాంతానికి రానున్నారు. ఈ క్రమంలో వైద్య వర్గాలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాయి. గయ ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్ వంటి పలు ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాయి. ఈ క్రమంలో ఆదివారం జలుబు, దగ్గుతో బాధపడుతోన్న 33 మందిని పరీక్షించగా.. నలుగురికి పాజిటివ్‌గా తేలింది. వారు ఇంగ్లాండ్, మయన్మార్ వాసులని ప్రాథమిక సమాచారం. అందులో ముగ్గురిని గయలో ఐసోలేషన్‌లో ఉంచారు. మరో వ్యక్తి దిల్లీ వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దాంతో వైద్య వర్గాలు అప్రమత్తమయ్యాయి.

చైనా నుంచి బెంగళూరు వచ్చిన వ్యక్తికి కరోనా..

నిన్న చైనా నుంచి బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్రయానికి చేరుకున్న వ్యక్తికి కరోనా పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ వ్యక్తిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి, ఐసోలేషన్‌లో ఉంచినట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆ కొవిడ్ నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపారు.

ఒకపక్క చైనాలో కరోనా విలయం సృష్టిస్తుండగా.. బ్రెజిల్, అమెరికా, జపాన్, దక్షిణ కొరియాలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో భారత్ ముందస్తు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వాలకు అడ్వైజరీ జారీ చేసింది. అలాగే ఈ రోజు కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ.. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు చెందిన ప్రతినిధులతో సమావేశం కానున్నారు.

మద్యం బానిసలకు పిల్లనివ్వకండి.. కొడుకు గురించి చెప్తూ కేంద్రమంత్రి భావోద్వేగ విజ్ఞప్తి

లఖ్‌నవూ: మద్యానికి బానిసైన అధికారి కంటే ఓ రిక్షా కార్మికుడు, లేదా కూలీ.. పెళ్లికొడుకుగా మంచి ఎంపిక అని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి కౌశల్ కిశోర్ వ్యాఖ్యానించారు. మద్యానం అలవాటైన యువకులకు .. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను ఇచ్చి పెళ్లి చేయొద్దని సూచించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లంభువా అసెంబ్లీ నియోజకవర్గంలో మద్యం అలవాటు విముక్తిపై నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తన వ్యక్తిగత అనుభవాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగులయ్యారు. 'నేను ఒక ఎంపీగా, నా భార్య ఓ ఎమ్మెల్యేగా ఉండీ.. మద్యానికి అలవాటైన నా కుమారుడి ప్రాణాలను కాపాడుకోలేకపోయాం. అతడు రెండేళ్ల క్రతం మరణించాడు. అప్పుడు అతని కుమారుడి వయసు కేవలం రెండేళ్లే. అతడి భార్య ఏకాకిగా మిగిలింది' అని మంత్రి వాపోయారు. 'మీరు మీ కుమార్తెలు, అక్కాచెల్లెళ్లను ఇటువంటి పరిస్థితి నుంచి కాపాడండి' అని కోరారు.

పోలికల్లోనే కాదు.. మార్కుల్లోనూ వీరు కవలలే

పశ్చిమబెంగాల్‌లో ఇద్దరు కవలలు పోలికల్లోనే కాదు.. చదువుల్లోనూ ఒకేలా మార్కులను సంపాదించారు. వారిద్దరూ వేర్వేరు విభాగాల్లో చదువుకున్నా సరే.. ఫలితాల్లో మాత్రం ఒకేలా మార్కులు రావడం విశేషం. కోల్‌కతాలోని జాదవ్‌పుర్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న వీరిద్దరూ.. 9.54 జీపీఏ సాధించి యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారు. ఈ మేరకు డిసెంబర్ 24న జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో బంగారు పతకాలు, ధ్రువీకరణపత్రాలు అందుకున్నారు.

కోల్‌కతా నగరానికి చెందిన సుభేందు, దివేందు ప్రమాణికలు 5 నిమిషాల తేడాలో జన్మించారు. చిన్నప్పటి నుంచి ఆడుకోవడం, చదువుకోవడం.. అన్నీ కలిసే చేసేవారు. వీరి ప్రవర్తన కూడా ఒకేలా ఉండేది. పదో తరగతి వరకూ ఇద్దరూ కలిసే చదువుకున్నారు. ఇంటర్ నుంచి వేర్వేరు సబ్జెక్టులను ఎంచుకున్నారు. విభాగం ఏదైనా సరే ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి.. కోల్‌కతాలోని ప్రతిష్ఠాత్మక జాదవ్‌పుర్ యూనివర్సిటీలో చోటు సంపాదించారు.

సుభేందు జియాలజీ విభాగాన్ని ఎంచుకోగా.. దివేందు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఎంచుకున్నాడు. ఇద్దరి విభాగాలు వేరైనా రోజూ కలిసే చదువుకునేవారు. దీంతో వారిద్దరూ సమానంగా.. 9.54 జీపీఏ సాధించి యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారు. దివేందు ఐఐటీ-ఖరగ్‌పుర్‌లో ఉన్నత చదువును కొనసాగించనుండగా.. సుభేందు జర్మనీ వెళ్లనున్నాడు.

భారత్ 'రాకెట్ ఫోర్స్'కు రంగం సిద్ధం..

చైనాతో తలపడేందుకు భారత్ మరో కొత్త ఆయుధం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఉన్న త్రివిధ దళాలకు తోడు రాకెట్ ఫోర్సును తయారు చేసేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతోంది. ఇందుకోసం బాలిస్టిక్, క్రూయిజ్, క్వాజి బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేస్తోంది. రాకెట్ ఫోర్సును ఏర్పాటు చేసే దిశగానే ఈ అడుగులు పడుతున్నట్లు రక్షణ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. చైనా 1966లోనే ఇటువంటి రాకెట్ ఫోర్సును పునాది వేసింది. 2015లో పీఎల్‌ఏ 2వ ఆర్టిలరీ ఫోర్స్ పేరు మార్చి రాకెట్ ఫోర్సుగా చేసింది. దీని వద్దే చైనాలో అత్యధిక అణ్వాయుధాలు ఉన్నాయి. మూడేళ్లలో దీని సైజును 33 శాతం పెంచినట్లు వార్తలొస్తున్నాయి. దీని పరిధిలోకి భారత్‌లోని నగరాలన్నీ వస్తాయి. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక రాకెట్ ఫోర్స్ కలిగిన దేశాల్లో డ్రాగన్ అగ్రభాగాన నిలిచింది. భారత్‌తో సరిహద్దు వివాదం రేగినాక చైనాకు చెందిన రాకెట్ ఫోర్స్‌ను వాస్తవాధీన రేఖ వద్ద మోహరించింది. ఈ క్రమంలో భారత్ కూడా ఇటీవల రాకెట్ ఫోర్స్ ఏర్పాటుపై దృష్టి పెట్టింది.

ఏమిటీ రాకెట్ ఫోర్స్..?

భవిష్యత్తులో యుద్ధాలు నేరుగా జరగవు.. దళాలు ముఖాముఖి తలపడే సమయానికి శత్రువును పూర్తిగా కుంగదీస్తారు. ఇలాంటి వ్యూహంలో భాగంగానే ఉక్రెయిన్ పై రష్యా తొలి రోజు క్షిపణుల వర్షం కురిపించి కీలక మౌలిక వసతులను ధ్వంసం చేసింది. క్షిపణులు, డ్రోన్లు, సైబర్ ఆయుధాలే కీలక పాత్ర పోషిస్తాయి. "భవిష్యత్తు యుద్ధాలు చాలావరకూ 'కాంటాక్ట్ లెస్', మానవ రహితంగా జరుగుతాయి. ట్యాంకులు, సైనిక పోరాటాల కంటే సుదూరం నుంచి ప్రయోగించే స్టాండ్ ఆఫ్ ఆయుధాలు, సైబర్ ఆయుధాలు, రహస్య కార్యకలాపాలతో జరుగుతాయి" అని సెంటర్ ఫర్ లాండ్ వార్ఫేర్‌కు రాసిన పేపర్‌లో బ్రిగేడియార్ బిమల్ మోంగా పేర్కొన్నారు.

భారత్ రాకెట్ ఫోర్సుకు సన్నాహాలు..

భారత్ గత కొన్ని నెలలుగా రాకెట్ ఫోర్స్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. గతేడాది సెప్టెంబర్‌లో నాటి సీడీఎస్ దివంగత బిపిన్ రావత్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఈ క్రమంలో భాగంగానే ప్రళయ్ క్షిపణిని వేగంగా అభివృద్ధి చేస్తోంది. ఇది 150-500 కిలోమీటర్ల మధ్య లక్ష్యాలను ఛేదించగలదు.

పైగా ఇది క్వాజి బాలిస్టిక్ విధానంలో ప్రయాణిస్తుంది. అందే బాలిస్టిక్ క్షిపణి మాదిరిగా వెళ్లిన.. అవసరమైన సమయంలో దిశ మార్చుకోగలదు. దీంతో శత్రు గగనతల రక్షణ వ్యవస్థలు వీటిని గుర్తించలేవు. అంటే వాస్తవాధీన రేఖ సమీపంలో చైనా సైనిక మౌలిక వసతులను ఇది ధ్వంసం చేయగలదు. తాజాగా ఈ క్షిపణి అభివృద్ధిని వేగవంతం చేసింది. ఇటీవలే 24 గంటల వ్యవధిలో రెండు సార్లు దీనిని పరీక్షించింది. తాజాగా 120 క్షిపణుల కొనుగోలు ఆర్డర్‌కు రక్షణశాఖ క్లియరెన్స్ లభించింది. ఈ క్షిపణిని సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించే కె-సిరీస్ క్షిపణి నుంచి అభివృద్ధి చేశారు.

మరో వైపు భారత్ అణ్వాయుధాలు ప్రయోగించే అగ్ని-5 రేంజిని మరింత పెంచి ప్రయోగించింది. దీనిలో ఇనుము స్థానంలో లోహ సమ్మేళనాలు(అలాయ్) వాడటంతో బరువు తగ్గి దీని రేంజ్ 5,000 నుంచి 7,000 కిలోమీటర్లకు చేరినట్లు రక్షణ రంగ విశ్లేషకులు పేర్కొంటున్నారు. దీని రేంజిలోకి చైనా ప్రధాన నగరాలు మొత్తం వచ్చాయి. ఈ క్షిపణి పరీక్షకు భారత్ బంగాళాఖాతంలో నోటామ్(నోటిస్ టు ఎయిర్ మన్) జారీ చేయగానే చైనాకు చెందిన నిఘా నౌక యువాన్ వాంగ్-5 హిందూ మహా సముద్రంలో ప్రత్యక్షమైంది. ఈ క్షిపణి సామర్థ్యాన్ని అంచనా వేయడానికే ఇది వచ్చింది.

ఈ నేపథ్యంలో అగ్ని-5ను చైనాలోని నగరాలను టార్గెట్ చేయడానికి, అణు దాడులు చేయడానికి వాడే అవకాశం ఉంది. ఇక ప్రళయ్ క్షిపణిని సరిహద్దుల్లో మోహరించి.. చైనా రాకెట్ ఫోర్స్ పరికరాలు, ఇతర సైనిక స్థావరాల విధ్వంసానికి వాడొచ్చు. ప్రళయ్ క్షిపణులు రోడ్డు మార్గం ద్వారా తరలించే అవకాశం ఉండటంతో వేగంగా మోహరించవచ్చు.

రాకెట్ ఫోర్సు నిర్వహణ భారత్ భరించగలిగే స్థాయిలో ఉండాలి. అగ్ని వంటి దీర్ఘ శ్రేణి క్షిపణులను భారీ స్థాయిలో ఉపయోగించలేం. ఇక బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణి ఉంది. కానీ, ఒక్కో క్షిపణి ఖరీదు రూ.34 కోట్లు ఉంటుంది. భారత్ రాకెట్ ఫోర్సుకు మరింత చౌకగా లభించే క్షిపణులు అవసరం. ఆర్థికంగా ప్రళయ్ క్షిపణి కొంత చౌకగా తయారు కావడం కలిసొచ్చే అంశం.

సరిహద్దు వద్ద సిరంగాలు అందుకేనా..

భారత్ సరిహద్దుల్లో భారీ ఎత్తున వ్యవూహాత్మక సొరంగాలను నిర్మిస్తోంది. ఇవి కేవలం కీలక సమయాల్లో దళాలను వేగంగా తరలించడంతోపాటు పలు వ్యూహాత్మక అవసరాలను పూర్తి చేస్తాయి. వీటిల్లో భూమిపై నుంచి ప్రయోగించే క్షిపణులను భద్రపర్చేందుకు కూడా వీలుంటుంది. చైనా రాకెట్ ఫోర్స్ కూడా సరిహద్దు వద్దే మోహరించింది. ఈ నేపథ్యంలో శత్రువులు మందస్తుగా దాడి చేసి మన క్షిపణి వ్యవస్థలను ధ్వంసం చేయకుండా భూగర్భ నిర్మాణాలు సురక్షితమైనవి. ఈ సొరంగాలు వాటికి కూడా ఉపయోగపడతాయి. చైనా వద్ద కూడా భారీ ఎత్తున భూగర్భ నిర్మాణాలు ఉన్నాయి. అటువంటి నిర్మాణాల సంఖ్యను ఇంకా పెంచుకొంటూ పోతోంది.

పొరపాటున అకౌంట్‌లో రూ.2కోట్లు పడితే..

బ్యాంక్ నుంచి పొరపాటున ఇద్దరు యువకుల ఖాతాలకు రూ.2.44 కోట్లు జమ అయ్యాయి. ఆ డబ్బును వారు విలాసాలకు ఖర్చు చేశారు. ఈ ఘటన కేరళలోని త్రిస్సూర్‌లో జరిగింది. ఈ కేసులో అరింబూర్‌కు చెందిన నిధిన్, మను అనే ఇద్దరు నిందితులను త్రిస్సూర్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఈ డబ్బులతో ఖరీదైన ఫోన్లు, వస్తువులను కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. కొంత డబ్బును లోన్‌లు కట్టేందుకు, షేర్ మార్కెట్లో మదుపు చేసేందుకు ఉపయోగించారని పేర్కొన్నారు.

తమ ఖాతాలో మిగిలిన మొత్తాన్ని 19 వేర్వేరు బ్యాంకుల్లోని 54 ఖాతాలకు బదిలీ చేసినట్లు పోలీసులు తెలిపారు. బ్యాంక్ నుంచి డబ్బులు వేరే ఖాతాల్లోకి వెళ్లాయని గుర్తించిన అధికారులు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులకు ఖాతా ఉన్న బ్యాంక్ మరో బ్యాంక్‌లో విలీనం కావడంతో.. సర్వర్‌లో సమస్య ఏర్పడి డబ్బులు వారి ఖాతాలో పడినట్లు తెలిపారు. మరోవైపు, బ్యాంకు సర్వర్‌లను తారుమారు చేసి నిందితులు డబ్బులు స్వాహా చేశారా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిస్సహాయుల పింఛన్లు తీయొద్దు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర నిస్సహాయుల పింఛన్లు తొలగించొద్దని జనసేన పార్టీ నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ. ఆనందను కోరారు. సోమవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు రెడ్డి కరుణ, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీష్, మండల శరత్ కుమార్, నేయిగాపుల సురేష్, శిరిపురపు గౌరి శంకర్ తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి సామాజిక పింఛన్లు అందుకుంటున్న వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర వారికి వాలంటీర్లు ఇచ్చిన నోటీసులపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 174 ప్రకారం 300 యూనిట్లు కరెంట్ కాలిందని, 1000 చదరపు అడుగుల్లో ఇల్లు ఉందని, వాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని, వ్యవసాయ భూములు ఉన్నాయంటూ నోటీసులు అందజేశారన్నారు. 15 రోజుల్లో వ్రాత పూర్వక లేఖ తో పాటు ఆధారం చూపించన పక్షంలో పింఛన్ శాశ్వతంగా తలగించడం జరుగుతుందని నోటీసుల్లో పేర్కొన్నారు అన్నారు. పింఛన్ పైనే ఆధారపడి జీవిస్తున్న లబ్ధిదారులు భయాందోళన గురవుతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో కొన్ని టెక్నికల్ ఇబ్బందులు ఉన్నాయనారు. తల్లిదండ్రులు పేరా ఇల్లు ఉంటుందని దాన్ని కొడుకులు కూతుర్లు అనుభవిస్తారని వృద్ధులకు ఎటువంటి ఆసరా ఉండదన్నారు. 0కార్యుల్లో ఉన్న ఇంటిని చూపించి పింఛన్ తొలగిస్తే అటు పిల్లలు చూడక, ఇటు ప్రభుత్వం పింఛన్ ఇవ్వకపోతే బాధితులు ఇబ్బంది పడే ప్రమాదం ఉందన్నారు. అలాగే పింఛన్ మంజూరు చేసినప్పుడే, ఇటువంటివన్ని ముందుగా చూడాలి తప్ప మధ్యలో ఇలా గందరగోళానికి గురి చేయకూడదు అన్నారు. అలాగే నోటీసులు అందుకున్నటువంటి వారిలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు, ఎవరు తోడు లేనటువంటి వారు నిస్సహాయకులే ఉన్నారన్నారు. అటువంటి వారికి రాతపూర్వక లేఖ తో పాటు సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు వద్దకు వెళ్లి ఆధారం తెచ్చుకోవడం కూడా తెలియదన్నారు. అటువంటి వారికి వాలంటీర్లతో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ కేవలం నోటీసు మాత్రమేనని, తొలగింపు కాదని, వివరణ ఇస్తే సరిపోతుందన్నారు . సహాయ సహకారాలను వాలంటీర్లు అందిస్తారని, ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తారన్నారు.

స్పందనకు 170 దరఖాస్తులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ పి. వెంకటరమణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి ఎన్. సీతా మహాలక్ష్మి అర్జీలు స్వీకరించారు. డి ఆర్ ఓ వికలాంగుల వద్దకు స్వయంగా వెళ్లి దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 170 దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయి

రాష్ట్ర స్థాయి యోగా పోటీలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర స్థాయి యోగా పోటీలను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తుందని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ రాష్ట్ర స్థాయి శాప్ యోగా లీగ్ (ఫేస్-11) క్రీడా పోటీలను నిర్వహిస్తుందని చెప్పారు. 8 నుండి 14 సంవత్సరాల వయసు గల బాలబాలికలకు ఈ నెల 27న తిరుపతి ఎస్.ఎస్.ఎస్ కాంప్లెక్స్ లోను, 14 నుండి 21 సంవత్సరాల వయసు గల బాలబాలికలకు ఈ నెల 29న కాకినాడ డి.యస్.ఎ స్టేడియంలో నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. వీటిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు రెండు వందల రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించి తమ ఆధార్ కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రాలతో పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు.రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు యోగా శిక్షకులు జి. వెంకటేశ్వర రావు (సెల్ నెం 7842829449)ను సంప్రదించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

కుమ్మరి శాలివాహన సంక్షేమ కమిటీ ఏర్పాటు

విజయనగరం, డిసెంబరు 26 : కుమ్మరి శాలివాహన జిల్లా సంక్షేమ కమిటీ సభ్యులుగా ఉబ్బిశెట్టి అప్పలస్వామి, స్వయంబాబుకు కనకరావు, దొడ్డిగళ్ల పాపారావు, అరటికట్ల లక్ష్మి నియమితులయ్యారు. వీరికి నియామక పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి సోమవారం సాయంత్రం అందజేశారు. కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ మండెపూడి పురుషోత్తం, జిల్లా బిసి సంక్షేమాధికారి యశోధనరావు, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలో కమ్యూనిటీ హాలు నిర్మించుకొనేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఛైర్మన్ పురుషోత్తం విజ్ఞప్తి చేశారు.

కుమ్మరి వృత్తిదారులకు జగనన్న చేదోడు : కమిటీ ఛైర్మన్ పురుషోత్తం

కుమ్మరి వృత్తిదారులకు జగనన్న చేదోడు పథకాన్ని వర్తింపజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అంగీకరించారని, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండెపూడి పురుషోత్తం తెలిపారు. త్వరలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయని అన్నారు. తన పాదయాత్ర సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కుమ్మరి వృత్తిదారుల సమస్యలను తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి, తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగానే కుమ్మరి శాలివాహన కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని, ఎంఎల్సి పదవిని ఇస్తామని ఇచ్చిన రెండో హామీని కూడా ఆయన త్వరలో నిలబెట్టుకుంటారని అన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా కూడా తమ వృత్తిదారులకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు. జిల్లా కమిటీల పదవీకాలాన్ని రెండేళ్లకు పెంచారని తెలిపారు. తమ కులానికే ఆదర్శమూర్తి, రామాయణాన్ని రాసిన మొల్ల చరిత్రను త్వరలో టిటిడి ప్రచురించనుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్లాస్టిక్‌ను నిషేదించిన నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లో మట్టి టీ కప్పులను వినియోగించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు పురుషోత్తం వెల్లడించారు.

సినిమా బాబాయ్ కన్నుమూత

విలక్షణ నటనతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన మహా నటుడు చలపతి రావు ఇక లేరు. ఒకప్పుడు దుష్ట పాత్రలు అంటేనే చలపతి రావు గుర్తుకు వచ్చేవారు. ప్రతినాయకుడిగా, సహాయ నటుడిగా, హాస్య నటుడిగా తన దైన శైలిలో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన, మంత్ర ముగ్ధుల్ని చేసిన సీనియర్ నటుడు, నిర్మాత తమ్మారెడ్డి చలపతిరావు మరణించారు. చలపతిరావు మృతి తెలుగు సినిమా పరిశ్రమకు తీరని లోటు. చలపతి రావు కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని బల్లిపర్రు లో మణియ్య, నియ్యమ్మ దంపతులకు 1944 మే 8 న జన్మించారు. పదవ తరగతి తర్వాత విజయవాడ లో ఐ టి ఐ చదివిన వీరు కొంతకాలం ఆర్టీసి లో పనిచేశారు. చదువుకునే రోజుల్లోనే వీరు నాటకలపై ఆసక్తి కలిగి ఉండేవారు. పి యు సి లో ఉండగా ఇందుమతి ని ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు. ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు. రవి బాబు, శ్రీదేవి, మాలిని. సినిరంగంలో తన అదృష్టాన్ని పరీక్షించుకునే నిమిత్తమై మద్రాసు లో అడుగుపెట్టారు చలపతి రావు. ఎన్టీఆర్ సినిమా కథానాయకుడు లే చలపతి రావు కి తొలి అవకాశం దక్కింది. ఈ సినిమా విడుదలలో జాప్యం వలన సూపర్ స్టార్ కృష్ణ నటించిన గూఢచారి - 116 ద్వారా వెండితెరకు తొలిసారి అయ్యారు. ఏకంగా 6 దశాబ్దాల తన సుదీర్ఘ సినిమా కెరీర్ లో 1500 పైగా చిత్రాల్లో విభిన్న, పలు రకాల పాత్రలు పోషిస్తూ తన అమ్యూయమైన జీవితాన్ని సినిమా పరిశ్రమ కే అంకితం చేశారు వీరు. ' దాన వీర శూర కర్ణ ' చిత్రంలో ఏకంగా చలపతిరావు ఐదు పాత్రలు పోషించారు . సాక్షి, బుద్ధి మంతులు, టక్కరి దొంగ - చక్కని చుక్క వంటి చిత్రాల్లో మంచి పాత్రలు పోషించారు. నిన్నే పెళ్లాడతా (1996) సినిమాలో ఆయన వేసిన సాఫ్ట్ క్యారెక్టర్ రోల్ ఆయన జీవితాన్ని ఒక గొప్ప మలుపు తిప్పింది . అప్పటి వరకు విలన్ పాత్రలకే పరిమితం అయిన చలపతి రావు, అప్పటి నుండి అన్ని రకాల పాత్రలను పోషిస్తూ ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందుకున్నారు. చలపతిరావు ఆర్ సీ క్రియేషన్స్ బ్యానర్ ను స్థాపించి నిర్మాతగా మారి బాలకృష్ణ హీరోగా కలియుగ కృష్ణుడు, కడప రెడ్డమ్మ, జగన్నాటకం, పెళ్లంటే నూరేళ్ళ మంట, ప్రెసిడెంట్ గారి అల్లుడు, అర్ధరాత్రి హత్యలు, రక్తం చిందిన రాత్రి వంటి చిత్రాలు నిర్మించారు. చలపతి రావు కుమారుడు రవిబాబు నటుడిగా డైరెక్టర్ గా సినిమా పరిశ్రమ లో తన చత్తా చాటుతున్నారు. తెలుగు సినిమా పరిశ్రమలో ఒక బాబాయ్ లా అందరిచే పిలువబడిన చలపతిరావు - ఎన్టీఆర్, ఏ ఎన్ ఆర్, కృష్ణ, శోభన్ బాబు తరం నుండి చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ తరం ఆ తర్వాత నేటి తరం యువ హీరోలా చిత్రాల్లో సైతం విభిన్న పాత్రలు పోషించి అందరిచేత శభాష్ అనిపించుకున్న అరుదైన, విలక్షణ నటుడు.

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
9676683631

కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాకినాడ రామారావు పేటలో ఉన్న ప్రెస్ క్లబ్ లో క్రిస్మస్ కేక్ కట్ చేసి ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పి అచ్యుత రామారావు మాట్లాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు మిత్రులకు తెలియజేశారు. గతంలో దసరా, దీపావళి నేటి క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని ఆ తర్వాత సంక్రాంతి, రంజాన్ వంటి పండుగలను కూడా సహచర విలేకరుల మధ్య నిర్వహించి క్లబ్లో అన్ని మతాలను గౌరవించి వారికి సమాన ప్రాధాన్యత ఇచ్చి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామని రామారావు చెప్పారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కోనేటి శ్రీనివాసరావులతో పాటు సహచర విలేకరులు హాజరై క్రిస్మస్ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

శ్మశానాల ముందు మృతదేహాలతో భారీ క్యూ, చైనాలో దారుణ పరిస్థితులు

బీజింగ్: చైనాలో కరోనా కొత్త వేరియంట్ బీఎఫ్7 విజృంభిస్తోంది. రోజుకు లక్షల మందికి సోకుతోంది. వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచానికి కేసులు, మరణాలు తెలియనీయకుండా డ్రాగన్ ప్రభుత్వం కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నా.. సోషల్ మీడియాల్లో బయటపడుతున్న వీడియోలు హృదయాలను కలచివేస్తున్నాయి. వందల మంది మరణిస్తుండడంతో శ్మశానాల ముందు అంత్యక్రియల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు తలెత్తాయి.

ఆరోగ్య నిపుణులు ఎరిక్ ఫైగల్ డింగ్ తన ట్విట్టర్ ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. అందులో తమ వారికి అంత్యక్రియలు నిర్వహించేందుకు పెద్ద క్యూలైన్లో నిలుచుని మృతదేహాలను తీసుకెళ్తున్న హృదయవిదారక వీడియో వైరల్‌గా మారింది. 'శ్మశానవాటికల్లో పెద్ద క్యూలైన్లు ఉన్నాయి. మీ ప్రియమైన వారి అంత్యక్రియల కోసం క్యూలైన్లలో వేచి ఉండటమే కాదు, ఆ సమయంలో వారిని మోసుకెళ్లాల్సి వస్తుందని ఊహించుకోండి. భయంకరమైన కోవిడ్ 19 చైనాను చుట్టివేయడంపై సానుభూతి చూపుదాం.' అంటూ ట్విట్టర్‌లో రాసుకొచ్చారు.

చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ నుంచి ఓ డాక్యుమెంట్ లీక్ కావడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. డిసెంబర్ 1 నుంచి 20 మధ్య దేశంలోని సుమారు 17.56 శాతం మంది 25 కోట్ల మందికి వైరస్ సోకింది. రోజుకు లక్షల మంది వైరస్ బారినపడుతున్నారు.

క్రికెట్ రంగానికి కలిసి రాని 2022

న్యూఢిల్లీ: 2022 మరి కొన్ని రోజుల్లో కాలగర్భంలో కలిసిపోతుంది. వివిధ రంగాలో ఈ ఏడాదిలో జరిగిన విశేషాలు అందరూ నెమరేసుకుంటున్నారు. ప్రధానంగా క్రికెట్ రంగానికి 2022 కలిసి రాదనే చెప్పవచ్చు. సంవత్సర ఆరంభంలో కాస్త అనుకూల ఫలితాలు వచ్చినా.. ఓవరాల్ గా మాత్రం తీవ్ర విషాదాన్నే మిగిల్చింది. టీ20 ఆసియా కప్ ఓటమితో పాటు పాకిస్తాన్ బంగ్లాదేశ్ చేతుల్లో ఓడిపోయిన రికార్డు ఈ సంవత్సరంలో టీమిండియాను మరింత కృంగదీసింది.. ఈ సంవత్సరం మొత్తం భారత జట్టు 67 మ్యాచ్ లు ఆడింది. అందులో 43 విజయాలు సాధించింది. 20 ఓడిపోయింది. వీటిలో ఆరు పరాజయాలు మాత్రం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేశాయి.2021-22 సంవత్సరం టీ20 ఫార్మాట్ లో భారత్ కు చేదు అనుభవమే మిగిల్చింది. టీ-20 అంతర్జాతీయ సిరీస్ లో భారత్ గ్రూప్ స్టేజ్-5 మ్యాచ్ లు ఆడింది. వీటిలో నాలుగు మ్యాచ్ లు విజయం సాధించి సెమీస్ కు చేరింది. ఆ తరువాత ఇంగ్లాండ్ చేతిలో ఓడి ఇంటికి పయనమైంది. అయితే ప్రపంచ కప్ చేజారడంతోపాటు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ చేతిలో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్ భారత్ 10 వికెట్ల తేడాతో పరాజయం కావడం తీవ్ర ఆవేదనకు గురి చేసింది.వన్డే సిరీస్ లోనూ భారత్ కు ఈఏడాది కలిసి రాలేదు. దక్షిణాఫ్రికాతో ఆడిన 3-0 సిరీస్ ను కోల్పోయింది. ఆ తరువాత బంగ్లాదేశ్ తో జరిగిన వన్డే సిరీస్ లోనూ ఇండియా ఓడిపోయింది. 2-1 తేడాతో బంగ్లాదేశ్ కప్ సాధించింది. మొత్తం ఈ ఏడాదిలో భారత్ 24 మ్యాచ్ లు ఆడగా.. 14 మాత్రమే గెలుచుకుంది.దక్షణాఫ్రికాతో జరిగిన టెస్ట్ క్రికెట్లోనూ ఇండియా పరాజయం పాలైంది. తొలి మ్యాచ్ విజయం సాధించిన భారత్ కు ఆశలు పెరిగినా.. ఆ తరువాత వేవల ప్రదర్శనతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ ఏడాది మొత్తంగా 7 మ్యాచ్ లు ఆడిన టీమిండియా నాలుగు మాత్రమే విజయం సాధించింది.ఓ వైపు ఇలా వరుస ఓటమిలతో పాటు టీమిండియా జట్టులో వివాదాలు విమర్శలు పెద్ద ఎత్తున వచ్చాయి. టీ 20 ప్రపంచ కప్ చేజారడంతో కెప్టెన్ విరాట్ కోహ్లీపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆ తరువాత సఫారీలు సైతం భారత్ ను ఓడించడంతో విరాట్ కోహ్లి తీవ్ర మనస్తాపం చెంది తన కెప్టెన్సీ పదవికి రాజినామా చేశారు.దీంతో కెప్టెన్ గా రోహిత్ శర్మ నియామకమయ్యారు. అయితే రోహిత్ ఆధ్వర్యంలోనూ భారత్ ఆట తీరు మెరుగుపడలేదు. ఆయన ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉండడంతో పలు మ్యాచ్ లు ఓడిపోవాల్సి వచ్చింది. వీటికి తోడు కొందరు ప్రముఖుల ఆటగాళ్లకు గాయాలు కావడం జట్టును మరింత బలహీనం చేసింది. మొత్తంగా 2022 సంవత్సరం ఇండియన్ క్రికెట్ కు కలిసి రాలేదని చెప్పవచ్చు.

మళ్లీ టీడీపీలోకి ఆదినారాయణరెడ్డి?

విజయవాడ: ఏపీలో ఎన్నికలకు కేవలం ఏడాదికన్నా మాత్రమే సమయం ఉండటంలో ఆదినారాయణరెడ్డి మళ్లీ టీడీపీలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. ప్రస్తుతం జమ్మలమడుగులో టీడీపీకి అభ్యర్థి లేకుండా పోయారు. గతంలో రామసుబ్బారెడ్డి రూపంలో గట్టి అభ్యర్థి టీడీపీకి ఉండేవారు. అయితే రామసుబ్బారెడ్డి వైసీపీ తీర్థం తీసుకున్నారు. దీంతో ఆదినారాయణరెడ్డి రాకకు పెద్ద ఇబ్బందులు ఉండకపోవచ్చు. త్వరలోనే ఆదినారాయణరెడ్డి టీడీపీలో చేరొచ్చిన టాక్ నడుస్తోంది.కడప జిల్లా రాజకీయాల్లోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ లోనే కీలక నియోజకవర్గాల్లో ఒకటి.. జమ్మలమడుగు. ఫ్యాక్షన్ రాజకీయాలకు పెట్టింది పేరైన ఈ నియోజకవర్గం వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఆసక్తి రేకెత్తిస్తోంది. ప్రస్తుతం జమ్మలమడుగు నుంచి వైసీపీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి పోటీ చేసే అవకాశం ఉంది.. లేదంటే ప్రస్తుత కడప ఎంపీగా ఉన్న వైఎస్ అవినాష్ రెడ్డి పోటీ చేయొచ్చని అంటున్నారు.కాగా జమ్మలమడుగు నుంచి ఆదినారాయణరెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004 2009ల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఆదినారాయణరెడ్డి 2014లో వైసీపీ తరపున గెలుపొందారు. ఆ తర్వాత పార్టీ ఫిరాయించి టీడీపీలో చేరారు. అంతేకాకుండా మంత్రిగానూ పనిచేశారు.ఇక 2019లో టీడీపీ తరపున కడప ఎంపీగా పోటీచేసిన ఆదినారాయణరెడ్డి ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించి అధికారంలోకి రావడంతో ఆదినారాయణరెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం బీజేపీ నేతగానే ఉన్నారు. అయితే రాయలసీమలో బీజేపీకి కనీస ఓటు బ్యాంకు కూడా లేకపోవడంతో ఆ పార్టీ తరపున బరిలోకి దిగినా గెలుపొందడం కష్టమనే భావనలో ఆదినారాయణరెడ్డి ఉన్నట్టు టాక్. ఈ నేపథ్యంలో ఆయన మళ్లీ టీడీపీ వైపు చూస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అందులోనూ ఈసారి జనసేన-టీడీపీ పొత్తు కుదిరే అవకాశం కూడా కనిపిస్తుండటంతో టీడీపీలోకి వస్తే సులువుగా గెలుపొందడం ఖాయమనే భావనలో ఆదినారాయణరెడ్డి ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ఏపీ సీఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మొదట ఆదినారాయణరెడ్డిపై ఆరోపణలు వచ్చాయి. వైసీపీ ఆయనపైనే ప్రధానంగా అభియోగాలు మోపింది. అయితే అది ఈ అభియోగాలను తీవ్రంగా ఖండించారు. తాను ఏ విచారణకైనా సిద్ధమని సవాల్ చేశారు. అంతేకాకుండా వైఎస్ వివేకా హత్యను కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారించాలని హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు.కాగా 2014లో వైసీపీ తరపున జమ్మలమడుగు నుంచి గెలిచిన ఆదినారాయణరెడ్డి తర్వాత పార్టీ ఫిరాయించి టీ డీపీలో చేరి మంత్రి అయ్యారు. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం తనను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉండటంతోనే బీజేపీలో చేరారని చెబుతున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండ టంతో తనకు వైసీపీ ప్రభుత్వం నుంచి రక్షణ లభిస్తుందనే ఒకే ఒక ఉద్దేశంతో బీజేపీలో చేరారని అప్పట్లోనే వార్తలు వచ్చాయి.

2023లో వర్క్ ఫ్రమ్ హోమ్..

న్యూఢిల్లీ: కరోనాను ప్రపంచం కోలుకుంటుందని అంతా భావిస్తున్న తరుణంలో చైనాలో వెలుగు చూస్తున్న కొత్త కేసులు మానవాళిని మరోసారి కలవరానికి గురిచేస్తోంది. గత కొన్ని రోజులుగా చైనాలో కరోనా కేసుల లక్షల్లో నమోదవుతుండటంతో పాటు మరణాలు కూడా భారీగా నమోదవుతున్నాయి. చైనా అధికారికంగా మృతుల సంఖ్య వెల్లడించనప్పటికీ శ్మశాన వాటికలన్నీ కరోనా మృత దేహాలతో నిండిపోయినట్లు తెలుస్తోంది.ఇక చైనాలోని ఆస్పత్రులన్నీ కరోనా రోగులతో నిండిపోయాయి. కొందరు రోగులకు బెడ్లు కూడా దొరకని దయనీయ పరిస్థితి చైనాలో దాపురించింది. గత 25 రోజుల్లో చైనాలో 25 కోట్ల మంది ప్రజలు ఒమిక్రాన్.. బిఎఫ్ 7 వైరస్ ల బారిన పడ్డారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చైనాలో జీరో కోవిడ్ విధానం ఎత్తివేయడం.. కోవిడ్ వాక్సినేషన్ విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితికి కారణంగా కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో చైనా చుట్టుపక్కల దేశాలు కరోనా విషయంలో అప్రమత్తం అవుతున్నాయి. అఫ్ఘనిస్తాన్.. భూటాన్.. పాకిస్తాన్.. కజకిస్తాన్.. రష్యా .. తజకిస్తాన్.. వియత్నంతో పాటుగా ఇండియా.. అమెరికా దేశాలు ప్రజలను అలర్ట్ చేశాయి. ప్రజలంతా మళ్లీ కరోనా నిబంధనలు పాటించాలని.. మాస్కులు ధరించాలని సూచనలు చేశాయి. అంతేకాకుండా వ్యాక్సిన్ డ్రైవ్ పై కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నాయి. కరోనా పరిస్థితుల దృష్ట్యా బడా కంపెనీలన్నీ మళ్లీ వర్క్ ఫ్రం హోంపై ఆలోచనలు చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం కరోనా కారణంగా కంపెనీలన్నీ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం అలవాటు చేశాయి. దీంతో రెండేళ్లుగా వారంతా ఆ కల్చర్ కు బాగా అలవాటు పడిపోయారు. ఆ తర్వాత కరోనా తగ్గుముఖం పట్టడంతో అన్ని కంపెనీలు ఉద్యోగులను తిరిగి ఆఫీస్ నుంచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అయిష్టంగానే ఉద్యోగులంతా తిరిగి కార్యాలయాల నుంచి పనులు చేస్తున్నారు.ఇప్పుడిప్పుడే మళ్లీ ఈ వ్యవస్థ గాడిలో పడుతున్న సమయంలో చైనాలో కరోనా కేసులు అందరినీ భయాందోళనకు గురిచేస్తున్నాయి. కరోనాపై కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అలర్ట్ చేస్తున్న నేపథ్యంలో కంపెనీలు సైతం ఉద్యోగులకు తిరిగి వర్క్ ఫ్రం హోం ఆఫర్ ను ఇచ్చేందుకు రెడీ అవుతున్నాయి. భారత్ లోనూ

కంపెనీలన్నీ వర్క్ ఫ్రమ్ హోం.. హైబ్రిడ్ మోడల్ లో పని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.భారత్ లోని ఫ్లిప్కార్ట్.. మారికో.. ఎల్ అండ్ టీ మైండ్ ట్రీ.. టాటా స్టీల్.. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ కంపెనీలతో పాటు పలు దిగ్గజ కంపెనీలన్నీ కొత్త ఏడాదిలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్.. లేదా హైబ్రిడ్ మోడల్ ను ఆఫర్ చేస్తున్నాయి. ఇకపై ఉద్యోగుల ఆఫీసుకు రావాల్సిన అవసరం లేదని.. వర్క్ ఫ్రం హోం పని చేసుకోవచ్చని చెబుతున్నాయి. ఈ సదుపాయంతో ఉద్యోగులకు ఆఫీస్ వర్క్ తో పాటు పర్సనల్ లైఫ్ ని బ్యాలెన్స్ చేసుకోవచ్చని అవకాశం లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జిల్లాకు 6090 కొత్త పెన్షన్లు మంజూరు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లా కు 6090 కొత్తపెన్షన్లు మంజూరయినట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో స్పందన కార్యక్రమం అనంతరం ప్రాధాన్యత అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం లక్షా ముప్పది ఏడువేల నలబై ఎనిమిది పెన్షన్లు అందిస్తున్నామని, కొత్తగా అరు వేల తొంబై పెన్షన్లు మంజూరైనాయని తెలిపారు. ప్రస్తుతం పెన్షన్లు పొందుతున్న వారిలో రెండువేల నాలుగువందల యాబై మంది అనర్హులు ఉన్నారని ఆరోపణలు రావడంతో ప్రస్తుతం వారికి నోటీసులు యిచ్చి విచారణ జరుగుతుందని, విచారణ అనంతరం అనర్హులను మాత్రమే తొలగించడం జరుగుతుందని, అర్హత ఉన్నవారిని ఎట్టిపరిస్థితులలోను తొలిచడం జరుగదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. పెన్షన్ల విచారణను ఈ నెల 28వ తేదీకల్లా పూర్తిచేయాలన అధికారులను ఆదేశించారు.జిల్లాకు కొత్తగా మంజూరైన పదకొండు వందల అరవైతొమ్మిది బియ్యం కార్డులను డౌన్లోడు చేసి వెంటనే పంపిణీ కార్యక్రమం పూర్తిచేయాలని, వచ్చేనెల నుండి వారికి బియ్యం అందించాలన్నారు. ఇకముందు ప్రభుత్వ కార్యాలయాలో ఫైల్స్ ఇ-ఆఫీసు విధానంలోనే రూపొందించాలని, కలెక్టరు కార్యాలయం నుండే ఈ విధాన్నాన్ని అమలు చేయడం ప్రారంభించాలన్నారు. ఆస్తిద్రోహ భూముల వివరాలను పంపించాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఓటరు నమోదు కొరకు వచ్చిన ధరఖాస్తులపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందన ధరఖాస్తులకు సకాలంలో పరిష్కారం చూపాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్ లతో కలసి స్పందన కార్యక్రమం లో ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు.విభిన్న ప్రతిభావంతులకు కలెక్టరు కార్యాలయంలో సెల్లారు హాలు నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ వారి నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఉచిత ఉపకరణాలు పంపిణీ పథకంలో భాగంగా బొత్స శిరీషకు పదిహేను వేల రూపాయలు విలువచేసే స్మార్ట్ ఫోన్, యడ్ల నారాయణకు ఏడువేల అయిదువందల రూపాయలు విలువచేసే బ్రై సైకిల్,కె. సత్యనారాయణకు అయిదు వేల రూపాయలు విలువ చేసే హియరింగ్ ఎయిడ్స్ పంపిణీ చేసారు.

స్పందన కార్యక్రమంలో 105 అర్జీలు ప్రజలు అందజేసారు.గత ఐదు సంవత్సరాల నుంచి తోటపల్లి పాత కుడి - ఎడమ కాలువల ఆధునీకీకరణ పేరు చెప్పి వేసవి పంటలకు లేదా ఆరుతడి పంటలకు నీరు అందించడం లేదని, ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో చేయడం లేదని, ప్రాజెక్కులో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు వేసవి పంటల సమయంలో అందకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గరుగుబిల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎ. మధుసూదన్ తెలియజేస్తూ, సాంప్రదాయం ప్రకారం జనవరి 15 నుంచి ప్రాజెక్కులో ఉన్న నీరును విడుదల చేసి,వేసవి పంటలు లేదా ఆరుతడి పంటలకు సాగునీరు ఇప్పించవలసిందిగా అర్జీ అందజేసారు.వీరఘట్టం మండలం, తలవరం గ్రామ నివాసి అయిన సన్యాసమ్మ, తూడి గ్రామంలో ఉన్న భూరికార్డు లను మార్చివేసారని, వాటిని సరిచేయించి, రికార్డులను తారుమారు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు మక్కువ మండలం, సంబర గ్రామ నివాసి అయిన సెలవలస సావిత్రి తన ఒరిజనల్ సదరన్ సర్టిఫికేట్ బస్సులో పోయినదని, కొత్త సర్టిఫికేట్ ను మంజూరు చేయవలసిందిగా కోరారు.పార్వతిపురం మండలం, వెలంపేట గ్రామ కాపురస్సురాలైన కోట సరస్వతి , వేస్కంపేట పంచాయితీ మరియు గ్రామ పరిధిలో సర్వే నెం.147/1.2.3. లలో 200 చదరపు గజములు నివాస స్థలమును తన స్వంత ద్రవ్యం వెచ్చించి డాక్యుమెంట్ రిజస్ట్రర్ చేసుకొన్నామని, తన ఆడపిల్లలు పెండ్లి కొరకు స్థలమును అమ్మ జూపగా సదరు ఆ స్థలము తన పేరు ఆన్లైన్లో నమోదు కానందున సదరు స్థలము అమ్ముకొనుటకు కష్టముగా యున్నదని,సదరు స్థలం తన పేరున మ్యుటేషన్ చేసి, తన పేరున 1బి ఇప్పించవలసిందిగా కోరారు.గరుగుబిల్లి మండలం, నందివాని వలస గ్రామానికి చెందిన రెడ్డి సత్యం నాయుడు 2021 ఖరీఫ్ పంట కాలంలో అరటి పంట తుపానుకు నష్టపోయినందుకు ప్రభుత్వం వారు ఇన్పు రెన్సు సొమ్మును మంజూరు చేసారని, కాని ఆ సొమ్ము నా బ్యాంకు ఖాతాలో ఇప్పటి వరకు జమ కాలేదని, తనకు రావలసిన ఇన్పురెన్సు సొమ్మును తన ఖాతాలో జమ చేయవలసిందిగా కోరారు.గుమ్మలక్ష్మీపురం మండలం, ఎర్విన్ పేట గ్రామస్సురాలైన అయిన అరిక దమయంతి ఈ సంవత్సరం తనకు రావలిసిన చేయూత డబ్బులు రాలేదని, ఎందుకు రావడం లేదని గ్రామ సచివాలయం కి వెళ్ళి అడుగగా నువ్వు పోలీస్ స్టేషన్ లో గవర్నమెంట్ స్పీపర్ పనిచేస్తున్నట్లు ఉన్నదని, అందువలన నీకు చేయూత రాలేదని చెప్పుతున్నారని, నేను గవర్నమెంట్ స్పీపర్ కాదని కావున నాకు రావలిసిన ప్రభత్వ రాయితీలు తనకు వచ్చేవిధంగా చూడాలని కోరారు.సీతానగరం మండలం, సుభద్ర సీతారాంపురం గ్రామస్సురాలైన నమ్మ అప్పమ్మ తనకు అభయ హస్తం పెన్షన్ అందుకుంటుంది, వికలాంగుల పెన్షన్ రావడంలేదని, తనకు అభయ హస్తం పెన్షనుతో పాటు వికలాంగుల పెన్షన్ కూడా ఇప్పించవలసినదిగా కోరారు.కొమరాడ మండలం, ఉలికిరి పంచాయితీ మాజీ యం పి టి సి బిడ్డిక తమ్మయ్య తమ

ప్రాంతంలో రామభద్రపురం ఆర్ & బి నుండి ఉలికిరి వలస ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల తాకుతూ అల్లువాడ గ్రామానికి పోయే రోడ్డు చాలా అధ్వానంగా ఉండడం వలన రాకపోకలకు చాలా కష్టంగా ఉండని, రోడ్డు మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామపరిధిలోని సర్వేనంబరు 196లో 2007-08 సంవత్సరాలలో ఇందిరమ్మ గృహకల్ప కార్యక్రమంలో ఇళ్ల పట్టాలు యిచ్చియున్నారు. ఆర్థిక యిబ్బందుల వలన ఇళ్లు కట్టుకొనలేకపోయినామని, నెలరోజులలో నిర్మాణాలు మొదలు పెడతామని కావున అనుమతి యివ్వవలసినదిగా ఎం .జయమ్మ ఇతరులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖాధికారి జగన్నాథరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా సీటీ యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఏ.లావణ్య, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్. కె. పూర్ణ చంద్, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులకు ఉచిత బ్రై సైకిల్ పంపిణి

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో జనసేన పార్టీ అధ్వర్యంలో తదేకం ఫౌండేషన్ సభ్యులు జనసేన నాయకులు దివ్యాంగులకు ఉచిత బ్రై సైకిల్ పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉభయ గోదావరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మి, నాయకులు మురాలశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ తదేకం ఫౌండేషన్ సహకారంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 15 బ్రై సైకిల్స్ దివ్యాంగులకు వితరణ చేయడం జరిగిందని ఎప్పటినుండో ప్రభుత్వ కార్యాలు చుట్టూ తిరుగుతూ నిరాశ చెంది ఉన్న దివ్యాంగులను ఆదుకోవడం జరిగిందని రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చెపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తోలేటి శిరీష, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా అంగన్ వాడి పదోన్నతులు

విజయనగరం: జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్ వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలకు కార్యకర్తలుగా పదోన్నతులు కల్పించేందుకు చేపట్టిన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ సూర్యకుమారి తెలిపారు. అర్హత మేరకు అర్హులైన వారికి పదోన్నతులు కల్పిస్తామని తెలిపారు. పదోన్నతులు కల్పించేందుకు హామీ ఇస్తూ పలువురు వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, పదోన్నతుల కోసం ఎవరూ డబ్బులు చెల్లించవద్దని పేర్కొన్నారు. పదోన్నతి ఆశిస్తున్న వారు ఎలాంటి పైరవీలకు పాల్పడవద్దని సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారుల అధ్వర్యంలో పదోన్నతి అభ్యర్థుల జాబితాను రూపొందించి అర్హులకు పారదర్శకంగా పదోన్నతులు కల్పించేందుకు ప్రక్రియను చేపడుతున్నామని, ఎవరూ ఆందోళనకు గురి కావలసిన అవసరం లేదన్నారు.

రాష్ట్ర టీడ్కో చైర్మన్ కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం జమ్మూన ప్రసన్న కుమార్ టిడ్కో చైర్మన్ క్రిస్మస్ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వీటిచేసిన నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు . వివిధ చర్చి లు నుండి వీచేసిన మత పెద్దలు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలతో కలిసి నిరాడ్రాయిల పసికి గృహంలో మహిళకు చీరలు మగవారికి బట్టలు

మరియు ఫలములు అందించారు . ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎం పి టీ సి లు వెలది సంఖ్యలో నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ విధంగా కాఫీ తాగితే.. ఆరోగ్యానికి చాలా మంచిది..!

ఉదయాన్నే వేడి వేడి పొగలు కక్కే కాఫీ తాగుతూ ఉంటే.. స్వర్గంలో ఉన్న ఫీలింగ్ ఉంటుంది. కమ్మటి కాఫీ వాసన చూడగానే శరీరం మొత్తం యాక్టివ్ అయిపోతుంది. కొంతమందికి బెడ్ దిగకముందే.. కాఫీ కప్ చేతిలో ఉండాలి. మరికొందరు ఐదారు కప్పుల కాఫీ హాంఫట్ చేసేస్తారు. అలసిపోయిన శరీరానికి కాఫీ టానిక్‌లా పని చేస్తుంది. కానీ, కాఫీ తాగితే ఆరోగ్యానికి అంతగా మంచిది కాదని చాలా మంది అంటుంటారు. అయితే, అతిగా కాఫీ తాగేవారి ఆరోగ్యానికి హాని జరిగే అవకాశం ఉందని, లిమిట్‌గా తాగేవారికి ఎంతో మంచి చేస్తుంది. కాఫీ తాగేప్పుడు కొన్ని జాగ్రత్తలు, నియమాలు పాటిస్తే.. దాని మంచి గుణాలు పొందవచ్చని చెబుతున్నారు.

ఈ లాభాలు ఉంటాయి.. రోజూ 2 లేదా 3 కప్పుల కాఫీ తాగేవారు ఎక్కువకాలం జీవిస్తారని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. ఆస్ట్రేలియాకు చెందిన 'బేకర్ హార్ట్ అండ్ డయాబెటీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' శాస్త్రవేత్తలు ఈ అధ్యయనం జరిపారు.

కాఫీని తగిన మోతాదులో తాగితే గుండె సమస్యలు, డయాబెటీస్, స్ట్రోక్స్ తదితర సమస్యల నుంచి రక్షణ లభిస్తుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది.

కాఫీ మెదడును ఫ్రెషగా ఉంచుతుంది. కాఫీ కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. మెదడులో 'డోపామైన్' అనే న్యూరోకెమికల్‌ను తయారు చేస్తుంది. దీనివల్ల మీకు ఏకాగ్రత పెరుగుతుంది.

కాఫీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే రోగాల నుంచి రక్షిస్తాయి. క్యాన్సర్ కణాలను సైతం కాఫీ నియంత్రిస్తుంది.

ఈ జాగ్రత్తలు పాటించండి.. కొంతమంది లేవగానే ఖాళీకడుపుతో కాఫీ తాగుతుంటారు. కాఫీలో ఉండే యాసిడ్స్ మన ఆరోగ్యానికి హాని చేస్తాయి. ఈ అలవాటు ఉంటే మానుకోవడం మంచిది.

కాఫీ తయారు చేయడానికి క్వాలిటీ.. గింజలనే వాడండి. కెమికల్స్ ఉన్న కాఫీ బీన్స్ వాడితే.. అనారోగ్య సమస్యలు వస్తాయి.

కాఫీ పైన క్రీమ్ వాడేవారు ప్రక్టోజ్, ట్రాన్స్‌ఫ్యాట్ తక్కువగా ఉండే.. క్రీమ్ మాత్రమే ఎంచుకోవాలి.

మీ కాఫీ దాల్చినచెక్కపొడి వస్తే.. కాఫీ టేస్ట్ మరింత పెరుగుతుంది. రక్తంలోని చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

కాఫీలో చిటికెడు యాలకుల పొడి వేసుకోండి.. దీని వల్ల ఎసిడిటీ సమస్య దూరం అవుతుంది.

కాఫీలో కెఫిన్ ఉంటుంది. ఇది శరీరంలోని నీటి స్థాయిని తగ్గిస్తుంది. కాఫీ తాగిన పది నిమిషాల తర్వాత ఒక గ్లాస్ వాటర్ తాగితే మంచిది.

సైసే, వేయించిన ఆహారం తిన్న తర్వాత కాఫీ తాగొద్దు.

రోజుకు ఎంత కాఫీ తాగొచ్చు.. రోజుకు 400 మిల్లీ గ్రాముల కంటే ఎక్కువ కెఫిన్ తీసుకుంటే మన శరీరం అనారోగ్యం పాలవుతుందట. 400 మిల్లీ గ్రాముల కెఫిన్ అంటే..అంటే సుమారు 4 కప్పుల కాఫీ. రోజుకు 4 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే ఆరోగ్యానికి హాని జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

వీళ్లు కాఫీకి దూరంగా ఉండండి.. జీర్ణక్రియ సమస్యలున్న వారు కాఫీ తాగకపోడమే మంచిది. కాఫీ మీ పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. అలవాటు మానుకోలేకపోతే.. రోజుకు ఒక కప్పు తాగండి.

గర్భిణులు, పాలిచ్చే తల్లులు కాఫీ తాగకూడదని నిపుణులు చెబుతున్నారు.

ఎసిడిటీ సమస్యలు ఉన్నవారు కాఫీ తాగకూడదు. ఒకవేళ కాఫీ తాగాలనుకుంటే.. లంచ్ తర్వాత తాగండి.

యాంగ్జైటీ, డిప్రెషన్ సమస్యలున్న వారు కాఫీతో పాటు కెఫిన్ ఉండే ఇతర పానీయాలను కూడా పూర్తిగా దూరం పెట్టాలి.

ఆవాలతోనే కాదు వాటి ఆకులతోనూ అభిలషణీయమే ఆరోగ్య ప్రయోజనాలు

ప్రతి కూరలోనూ ఆవాలు వాడటం తెలిసిందే. తాలింపు సమయంలో ఆవాలు లేకపోతే ఏదో వెలితి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. ఆవాల గురించి చాలా మందికి తెలుసు. కానీ, ఆవాల ఆకుల గురించి చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. గోంగూర, తోటకూర, పాలకూర, బచ్చలికూరల్లాగే ఆవాల ఆకులను వండుకుని చక్కగా తినవచ్చు. ఆవాల ఆకుల్లో ఫైబర్, విటమిన్లు, ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఆవాల ఆకులతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

ఆవాల ఆకుల్లోని పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఎముకల్లో బలంగా చేస్తాయి. ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

ఆవాల ఆకుల్లోని పోషకాలు: ఒక కప్పు(56 గ్రాముల) పచ్చి ఆకుల్లో ఉండే పోషకాలు కేలరీలు: 15 ప్రోటీన్ : 2 గ్రాములు కొవ్వు: 1 గ్రాము కంటే తక్కువ పిండి పదార్థాలు: 3 గ్రాములు ఫైబర్: 2 గ్రాములు చక్కెర: 1 గ్రాము విటమిన్ ఏ: రోజువారీ విలువలో 9శాతం DV విటమిన్ B6 (పిరిడాక్సిన్): 6 శాతంDV విటమిన్ సి: 44 శాతం DV విటమిన్ ఈ: 8శాతం DV విటమిన్ కె: 120శాతం DV కాపర్: 10శాతం DV ఆవాల ఆకుల్లో కాల్షియం, పొటాషియం, రిబోఫ్లావిన్, మెగ్నీషియం, థయామిన్, జింక్, సెలీనియం, ఫాస్పరస్, నియాసిన్, ఫోలేట్ ఉంటాయి.

మస్టర్డ్ గ్రీన్ ఆరోగ్య ప్రయోజనాలు: వ్యాధులపై పోరాడే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్ అధికంగా ఉండటం వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ కణాలను దెబ్బతీసే అస్థిర అణువులు. కాలక్రమేణా ఈ నష్టం గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్ వ్యాధి వంటి తీవ్రమైన, దీర్ఘకాలిక పరిస్థితులకు దారితీస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. నిర్దిష్ట యాంటీఆక్సిడెంట్ల స్థాయిలు వివిధ రకాల ఆకుకూరలు మధ్య మారుతూ ఉంటాయి. సాధారణంగా ఈ ఆకుకూరలు ఫ్లేవనాయిడ్లు, టీటా కెరోటిన్, లుటిన్, విటమిన్ సి, ఈ వంటి యాంటీ ఆక్సిడెంట్ల యొక్క గొప్ప మూలం.

విటమిన్ K పుష్కలంగా ఉంటుంది

ఆవాల ఆకుల్లో విటమిన్ కే పుష్కలంగా ఉంటుంది. ఒక కప్పు అంటే 56 గ్రాముల ఆకుల్లో 120శాతం విటమిన్ కే ఉంటుంది. విటమిన్ కే రక్తం గడ్డకట్టడంలో సహాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది గుండె, ఎముకల ఆరోగ్యానికి కూడా అవసరం. తగినంత విటమిన్ కే గుండె జబ్బులు, బోలు ఎముకల వ్యాధి ప్రమాదాలను తగ్గిస్తుంది. దీని ఫలితంగా ఎముకల బలం తగ్గుతుంది. ఎముకల పగుళ్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. విటమిన్ కే లోపం వల్ల మెదడు ఆరోగ్యం ప్రభావితం అవుతున్నట్లు పలు అధ్యయనాల్లో తేలింది. విటమిన్ కే సరిపోకపోవడం వల్ల మెదడు పనితీరు బలహీనపడటం, చిత్తవైకల్యం, అల్జీమర్స్ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది ఆవాల ఆకుల్లో ఇమ్యూనిటీ మెరుగుపడుతుంది. ఒక కప్పు ఆకుల్లో రోజువారీ విటమిన్ సి అవసరాల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ విటమిన్ సి ఆవాల ఆకుల వల్ల అందుతుంది. విటమిన్ సి బలమైన రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన సీటిలో కరిగే విటమిన్. మీ ఆహారంలో తగినంత విటమిన్ సి తీసుకోకపోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుందని, అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. ఆవాల ఆకుల్లో విటమిన్ ఏ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక ప్రతిస్పందనకు మద్దతు ఇస్తుంది. టి కణాల పెరుగుదల మరియు పంపిణీని ప్రోత్సహిస్తుంది.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది ఆవాల ఆకుల్లో ఫ్లేవనాయిడ్లు, టీటా కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెజబ్బుల నుండి మనల్ని రక్షిస్తాయి. ఆవాల ఆకులు తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 15శాతం తగ్గుతుంది.

కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది ఆవాల ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లలో లుటిన్, జియాక్సంతిన్ ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయని పలు అధ్యయనాల్లో తేలింది. ఈ రెండు సమ్మేళనాలు రెటీనాను ఆక్సీకరణ నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. అలాగే హానికరమైన నీలి కాంతిని ఫిల్టర్ చేయడంలో సహాయపడతాయి.

జాజికాయతో.. ఈ అనారోగ్యాలకు చెక్?

జాజికాయ.. బిర్యానీకి ఎక్స్‌ట్రా టేస్ట్ తీసుకొస్తుంది. మాంసాహార వంటల్లో రుచికి, సువాసనకు తప్పనిసరిగా వాడతారు. దీన్ని కిళ్లీ/తమలపాకుల్లో వేసి తీసుకుంటారు. దీన్నే మేస్, నట్‌మెగ్ అంటారు. జాజికాయ వంటలకు టేస్ట్, వాసన తీసుకురావడమే కాదు.. మన ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదంలోనూ దీన్ని అనేక వ్యాధుల చికిత్సలో వాడుతుంటారు. జాజికాయలో ఫైబర్, థియామిన్, విటమిన్ బి 6, కాల్షియం, ఐరన్, మాంగనీస్, పొటాషియం తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. అలాగే రక్త సరఫరా మెరుగు పడుతుంది. జాజికాయ తీసుకుంటే.. ఆరోగ్యానికి ఎలాంటి మేలు జరుగుతుందో తెలుసుకోవాలంటే..

డయాబెటిస్‌కు చెక్.. జాజికాయ తీసుకుంటే.. డయాబెటిక్ పేషెంట్స్‌కు మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. జాజికాయ ప్యాంక్రియాటిక్ పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందని తేలింది. కానీ, ఇది తీసుకునే ముందు డాక్టర్‌నను సంప్రదించడం మేలు.

కొలెస్ట్రాల్ కరుగుతుంది.. జాజికాయకు అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించే సామర్థ్యం ఉందని స్పష్టం చేసింది. కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ రెండూ శరీరానికి అవసరమైన జిగట పదార్థాలు. కానీ, ఇవి శరీరంలో అధికంగా ఉండే.. సిరల్లో పేరుకుపోతాయి . గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది.

మగవారికి మేలు చేస్తుంది.. బలహీనమైన లైంగిక సామర్థ్యం, ఇన్‌ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడే మగవారికి జాజికాయ మేలు చేస్తుంది. ఇది లైంగిక ప్రేరేపణను మెరుగుపరుస్తుందని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. సెక్స్ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా వీర్యకణాలను వృద్ధి చేయడంలో సాయపడుతుంది. పురుషుల్లో ఏర్పడే నపుంసకత్వం, శీఘ్ర స్కలనం వంటి లైంగిక సమస్యలను దూరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు దూరం అవుతాయ్.. దీర్ఘకాలిక వాపు వల్ల ఆర్థ్రైటిస్, కీళ్ల నొప్పులు, గుండె జబ్బులు, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది. జాజికాయలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి, ఇది శరీరంలోని వాపులను తొలగిస్తుంది. ఈ సమస్యలు వచ్చే ముప్పు తగ్గుతుంది.

ఇన్ఫెక్షన్లకు చెక్.. E. coli వంటి బ్యాక్టీరియా ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. జాజికాయ మన డైట్‌లో చేర్చుకుంటే.. ఇన్ఫెక్షన్ల నయం అవుతాయి. జాజికాయలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇవి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు దివ్యౌషధంలా పనిచేస్తాయి.

మీ మూడ్ రీఫ్రెష్ చేస్తుంది.. శీతాకాలంలో బద్ధకంగా, విచారంగా అనిపిస్తూ ఉంటుంది. ఇది సీజనల్ డిజార్డర్. జాజికాయ మానసిక స్థితిని రిఫ్రెష్ చేస్తుంది. ఇది యాంటీడిప్రెసెంట్ డ్రగ్స్ లాగా పనిచేసి డిప్రెషన్, స్ట్రెస్ నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

మెదడు యాక్టివ్ అవుతుంది.. ఈ కాయలో లభించే 'మిరిస్టిసిన్' అనే పదార్థం మెదడు చురుగ్గా పనిచేసేందుకు సహకరిస్తుంది. అంతేకాక అల్జీమర్స్ తాలూకు లక్షణాలను అలస్యం చేయడానికి జాజికాయ సహాయపడుతుంది.

ఉదయాన్నే నిద్రలేవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

మనిషి జీవన విధానం మారుతోంది. చాలా మంది రాత్రి చాలా ఆలస్యంగా నిద్రపోతున్నారు. ఆలస్యంగా నిద్రపోవడం చాలామందికి హాబీగా మారింది. మరియు అది వారిని సంతోషపరుస్తుంది. దీంతో ఉదయం ఆలస్యంగా నిద్రలేవే అలవాటు పెరుగుతోంది. ఫోన్లు, టీవీల వినియోగం వల్ల ఆలస్యంగా నిద్రలేచే అలవాటు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారు. ఉదయాన్నే నిద్రలేవడం ఎంత మంచిదో తెలుసా?

అవును, మీరు ఉదయాన్నే లేచినప్పుడు, మీరు మీ రోజును ఆనందిస్తారు. మీ రోజు అద్భుతమైన రోజు అవుతుంది. అవును, ఉదయాన్నే మేల్కొలపడం వల్ల రోజంతా మీకు ఆనందంగా ఉంటుంది మరియు స్వచ్ఛమైన గాలి, పక్షుల కిలకిలరావాలు మరియు నిశ్శబ్దం మిమ్మల్ని నిజంగా మాట్లాడకుండా చేస్తాయి. ఇది ఆరోగ్యానికి కూడా మంచిది. ఉదయాన్నే నిద్రలేవడం వల్ల ఉత్పాదకత పెరుగుతుంది. నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుంది. కాబట్టి రాత్రి త్వరగా నిద్రపోవడానికి ప్రయత్నించండి మరియు ఉదయాన్నే మేల్కొలపండి, తద్వారా మీ జీవితంలో ఏమి జరుగుతుందో మీరు చూడవచ్చు. కాబట్టి ఉదయాన్నే నిద్రలేవడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో పూర్తి సమాచారం ఇక్కడ ఉంది.

ఉత్పాదకతను పెంచుతుంది! తెల్లవారుజామున నిద్రలేవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయాన్నే నిద్రలేవడం వల్ల ఆ రోజు మిమ్మల్ని పూర్తిగా యాక్టివ్‌గా ఉంచుతుంది. మీరు ఏ పని చేసినా చురుగ్గా చేస్తారు. అలాగే తెల్లవారుజామున నిద్రలేవడం వల్ల సూర్యుని అనుగ్రహం లభిస్తుంది. ఉదయం సూర్యకిరణాలు చర్మంలోకి చొచ్చుకుపోయినప్పుడు దాని ఆరోగ్యకరమైన లక్షణాలలో ఒకటి. అలాగే, ఈ సూర్యకిరణాల నుండి

మీ శరీరం కొత్త శక్తిని మరియు కొత్త శక్తిని పొందుతుంది. అలాగే మార్నింగ్ వైబ్ లేదా మార్నింగ్ వాతావరణం నిజంగా ఆనందదాయకంగా ఉంటుంది. ఆనందాన్ని ఇస్తుంది. అలాగే తెల్లవారుజామున నిద్రలేవడం వల్ల మనిషి ఉత్పాదకత పెరుగుతుంది. ఇది మనిషి తన ఉత్తమంగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది. తన సంస్థను కూడా లాభాల దిశగా తీసుకెళ్లగలదు. అయితే ఉదయాన్నే నిద్ర లేవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

ఏకాగ్రతతో కూడిన ఉదయం ఉదయాన్నే వచ్చే చల్లని జాత గాలి మీ జీవితంలో అద్భుతాన్ని సృష్టిస్తుంది. ఈ గాలి మీ ఏకాగ్రతను పెంచేంత శక్తివంతమైనది. కాబట్టి ప్రజలు ఉదయం ఉత్తమ గాలి కోసం ఉదయం యోగా మరియు వ్యాయామం చేస్తారు. ఇప్పుడు ఉదయం గాలి, వాతావరణం అస్తవ్యస్తమైన మనస్సును మారుస్తుంది మరియు మెరుగైన మరియు మరింత విజయవంతమైన మానసిక స్థితిని సృష్టిస్తుంది. వాతావరణం తాజాగా ఉండటమే కాకుండా మనసును తాజాగా ఉంచుతుంది. కాబట్టి మీరు మీ పనిపై పూర్తిగా దృష్టి పెట్టవచ్చు. అలాగే, ఉదయాన్నే తాజా గాలి, కొత్త సూర్యకాంతి మీ నొప్పి మరియు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇలా చేయడం ద్వారా మీరు మీ పనిని సరిగ్గా చేయగలరు మరియు మిమ్మల్ని లాభాల వైపు నడిపించగలరు.

ఈ అలవాటుకు అలవాటు పడండి మీరు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచినట్లయితే, మీరు ప్రతిరోజూ ఏదో ఒకటి చేయాలనుకుంటున్నారు. ఇది తరువాత మీ అభిరుచిగా మారుతుంది. తరువాత ఇది ఒక నమూనాగా మారుతుంది. ఉదాహరణకు, మీరు ఉదయాన్నే నిద్రలేచారు అనుకుందాం, మీరు యోగా చేస్తున్నారనుకోండి లేదా వాకింగ్‌కి వెళుతున్నారను కోండి.

ఈ రకమైన అభిరుచితో మీరు ఈ నమూనాకు సరిపోతారు. ఈ నమూనా మిమ్మల్ని ప్రతిరోజూ మేల్కొలపడానికి ప్రేరేపిస్తుంది. మనస్సు కూడా ఈ పద్ధతిని చేయమని శరీరాన్ని ప్రేరేపిస్తుంది. దీని ద్వారా మీరు ఉత్తమ జీవన శైలిని అలవర్చుకోవచ్చు. ఈ రకమైన నమూనా మిమ్మల్ని మరింత ఉత్పాదక వ్యక్తిగా చేస్తుంది. ఇది మీ పనిలో కనిపిస్తుంది. దీని ద్వారా జీవితంలో విజయం సాధించవచ్చు.

మీకు కొత్త రూపాన్ని ఇస్తుంది! ఆలస్యంగా పడుకోవడం మరియు ఆలస్యంగా మేల్కొలపడం మీకు ఏమీ చేయదని మీరు గమనించి ఉండవచ్చు. ముఖం కూడా కాస్త మూడీగా ఉంది. నిరుత్సాహం ఉంటుంది. కాబట్టి మీరు త్వరగా నిద్రలేవడం మంచిది. త్వరగా పడుకుని, త్వరగా నిద్ర లేవండి మరియు సరైన సమయానికి నిద్రపోవాలి. తద్వారా మీ ముఖం ఎకనిస్తుంది. మంచి రాత్రి నిద్ర కూడా కంటికింద క్లియర్ చేస్తుంది. ముఖం కూడా కాంతివంతంగా మెరుస్తుంది. హెల్తీ లుక్ మీ సొంతం అవుతుంది. కాబట్టి ఉదయాన్నే లేచి జీవితాన్ని ప్రారంభించండి మరియు జీవితం ఉత్తమంగా ఉంటుంది. రాత్రి ఆలస్యంగా నిద్రపోండి మరియు జీవితాన్ని ఆలస్యంగా పదిలిచేయండి. దేనిపైనా ఆసక్తి లేకుండా చేస్తుంది.

వీటిని తింటే ప్రోటీన్ పుష్కలంగా అందుతుందట

మొక్కల ఆధారిత ఆహారాలు కొన్ని ముఖ్య ఆహార సమూహాలపై పరిమితులను కలిగి ఉన్నాయని ఆనుకోవడం వల్ల వెజిటేరియన్స్ ఇబ్బంది పడుతున్నారు. దీని వల్ల వినియోగం కోసం తగినంత ప్రోటీన్స్ పుష్కనుక్కోవడం కష్టమవుతుంది. జింక్, బి విటమిన్లు వంటి విటమిన్స్, ఖనిజాల (శ్రేణికి ప్రోటీన్ మంచి మూలం. ఎక్కువ ప్రోటీన్ కండరాలను పెంచే పుష్టి. అదే బరువును తగ్గిస్తుంది. అయినప్పటికీ, బాగా ప్రణాళికాబద్ధమైన మొక్కల ఆధారిత ఆహారం ప్రోటీన్‌తో సహా మీకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుంది. మీ ఆహారంలో కొన్ని ప్రోటీన్ రిచ్ పుష్‌ని చేర్చుకోవచ్చు.

బాదంపప్పు.. ప్రోటీన్స్ ఎక్కువగా ఉండే బాదం పప్పు ఎన్నో లాభాలను అందిస్తుంది. శాస్త్రీయ అధ్యయనాలు బాదంపప్పులో ప్రోటీన్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్‌ని అందిస్తుంది. వర్కౌట్ తర్వాత కండరాలకు బలాన్ని అందించడంలో ఇది కీ రోల్ పోషిస్తుంది. ఆకలిని నియంత్రించి, కేలరీలు తీసుకోవాలన్న ఆలోచనను తగ్గిస్తుంది. కాబట్టి ఏటిని తీసుకోవడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. బాదంపప్పులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి హెల్తీ స్నాక్స్‌గా తీసుకోవచ్చు. విటమిన్ ఈ, మెగ్నీషియం, రైబోఫ్లేవిన్, జింక్ మొదలైన 15 కీలకమైన పోషకాలు ఉంటాయి. బాదంపప్పులను వెజిటేరియన్స్ ప్రోటీన్‌కి మూలంగా వాడొచ్చు. మంచి విషయం ఏంటంటే.. బాదంపప్పులో ట్రాన్స్ ఫ్యాట్ ఉండదు. హెల్తీ మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి.

టోపు.. వెజిటేరియన్స్‌కి టోపు గుడ్ ఆప్షన్ కొత్త శాకాహారులు పనీర్, కాటేజ్ చీజ్ కొంతమంది తినడానికి ఇష్టపడరు. కాబట్టి, దీని బదులు టోపు తినొచ్చు. ఇది పెరుగు సోయా పాలతో తయారవుతుంది. ప్రోటీన్‌కి మంచి మూలం. అదనంగా, ఇందులో ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అలాగే ఫాస్పరస్, ఐరన్, కాల్షియం, మాంగనీస్‌లు కూడా ఉన్నాయి. ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్‌కి మారాలనుకునేవారికి ఇది మంచి ఫుడ్. టోపు ప్రొడక్ట్స్ వంటకాలలో హ్యాపీగా తీసుకోవచ్చు టోపును ముక్కలుగా చేసి తురిమిన పాన్ ఫ్రైడ్, గ్రిల్ చేయొచ్చు.

పప్పు.. కాయధాన్యాలు, ప్రముఖంగా దాల్స్ తీసుకుంటారు. కందిపప్పు, ఎర్ర కందపప్పు, మినపపప్పు, పెసరపప్పు, శనగపప్పు ఇవన్నీ కూడా ఎక్కువగా ప్రోటీన్, ఫైబర్‌తో నిండి ఉంటాయి. చాలా మంది ఇళ్ళల్లో పప్పులు చాలా ముఖ్యం. అయినప్పటికీ వాటిని వినియోగించే విధానం రాత్రైల వారీగా మారుతుంది. ఇప్పటికీ పప్పులను చాలా ఇష్టంగా తింటారు. చాలా మంది ఇళ్ళల్లో పప్పు ఉండాల్సిందే.

పప్పులతో ఏమేం చేయొచ్చు.. ఏటిని చేయడం ఈజీ. రోటీ, ఇడ్లీ, దోశ మొదలైన వాటితో కలిపి వండొచ్చు. ఇవి మానవ శరీరానికి అవసరమైన అమైనో యాసిడ్స్‌ని అందిస్తాయి. అయినప్పటికీ, అవసరమైన అన్ని అమైనో యాసిడ్స్‌ని పొందేందుకు తృణధాన్యాలతో కలిపి తీసుకోవచ్చు. పప్పును దాల్ తడ్కా, సాంబార్, దోశ, ఇడ్లీ, ఖిచ్డి రూపాల్లో తీసుకోవచ్చు.

ఏటిని చేయడం ఈజీ. రోటీ, ఇడ్లీ, దోశ మొదలైన వాటితో కలిపి వండొచ్చు. ఇవి మానవ శరీరానికి అవసరమైన అమైనో యాసిడ్స్‌ని అందిస్తాయి. అయినప్పటికీ, అవసరమైన అన్ని అమైనో యాసిడ్స్‌ని పొందేందుకు తృణధాన్యాలతో కలిపి తీసుకోవచ్చు. పప్పును దాల్ తడ్కా, సాంబార్, దోశ, ఇడ్లీ, ఖిచ్డి రూపాల్లో తీసుకోవచ్చు.

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతులు మెడకు ఉరి తాళ్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించే ప్రక్రియ మానుకోవాలని జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా తెలుగు రైతు అధ్యర్యంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియ మానుకోవాలని సామవారం ఏపీ ఈపీడీసీఎల్ డి ఈ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అసిస్టెంట్ ఇంజనీర్ కు మెమోరాండం అందజేశారు . వైసిపి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించి రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులు మెడకు ఉరి తాళ్లు బిగించే కార్యక్రమాన్ని చేపట్టండని దీని మూలంగా వ్యవసాయ రంగాన్నే దెబ్బతీయాలని వైసీపీ ప్రభుత్వం చూస్తుందని శ్రీరామమూర్తి అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా చెరుకు పరి కాయకూరలు పండిస్తారని వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడులు పెరిగిపోయాయని కూలి రేట్లు ఎరువులు క్రిమినహారిక మందులు రేట్లు విపరీతంగా ప్రభుత్వం పెంచేసిందని దీనివల్ల రైతు పెట్టుబడి తిరిగి రావడం గిట్టుబాటు ధర లేక రైతులు అప్పులు కూ రికిపోయారని నష్టాలు రావడం వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు పేరిగిపోయాయని. ఇటువంటి సమయంలో రైతులకు మోటార్లకు మీటర్ల బిగించి రైతులు నడ్డి విరిచారని మల్లు నాయుడు ఆవేదన వ్యక్తపరిచారు. జగన్ రెడ్డి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ధరల స్థిరికరణ నిధులు 3000 కోట్లు ప్రతి సంవత్సరం బడ్జెట్లో కేటాయిస్తామని మాయ మాటలు చెప్పి నంగనాచి మాటలు మాట్లాడి ఒక్క రూపాయి నిధులు కేటాయించకపోవడం శోచనీయమని జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి మునిల నాయుడు మాట్లాడుతూ సుగర్ ఫ్యాక్టరీలో ఆధునికరణ చేసి రైతులను కార్మికులను ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం సుగర్ ఫ్యాక్టరీని మూయించే స్థితికి తీసుకొచ్చారని తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టారని చెరుకు పండించిన రైతులు పరిస్థితి దయనీయంగా ఉందని జీతాలు లేక అలమటిస్తున్నారని రైతులకు చెల్లించవలసిన బకాయిలు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని ఈ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా ముంచి వేసిందని దగా చేసిందని రైతులు ఉసురు పోసుకుంటున్నారని మునల నాయుడు వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు నాయకులు అక్కిరెడ్డి రమణబాబు (అనకాపల్లి) కాలింగ సన్యాసినాయుడు(చోడవరం) మల్ల నరసింగరావు (మునగపాక) ఉల్లంగుల గోవింద (ఎలమంచిలి) పేరకు కొండబాబు(మాడుగుల) బంటు గణేష (చోడవరం) కే కోటేశ్వరరావు (లక్కవరం) జి వెంకటరావు (చోడవరం) పెంటకోట లోవకృష్ణ (కసింకోట) రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ "వడ్డాది"కి జీవిత సాఫల్య సేవ పురస్కారం ప్రధానం!



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ 2022 సంవత్సరానికి జీవిత సాఫల్య సేవ పురస్కారం అవార్డు విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, దాన్యిక జ్యోతి తెలుగు దినపత్రిక ప్రధాన సంపాదకులైన వడ్డాది ఉదయకుమార్ కు ప్రకటించారు.ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని ఆర్. కె. కళ సాంస్కృతిక ఫౌండేషన్ (హైదరాబాద్) యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఈఅవార్డును ఉభయ రాష్ట్రాలయం బిసి గౌరవ అధ్యక్షులు డాక్టర్. ఆకుమల్ల నాని, ప్రముఖ వైద్యులు డాక్టర్. యుగంధర్, ఫౌండేషన్, నిర్వాహకులు డాక్టర్. రంజిత్,ఉదయ కుమార్ కి అవార్డు ప్రధానం చేశారు. అలాగే పలు రంగాల్లో విశిష్టసేవలు అందించిన వారికి కూడా అవార్డులు అందజేశారు. సాంస్కృతిక నృత్య ప్రదర్శన నిర్వహించారు. అధిక సంఖ్యలో అవార్డు విజేతలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 28 వ తేదీన నర్సీపట్నంలో జరిగే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రి నర్సీపట్నం చేరుకొని రూ. 500 కోట్లతో ఏర్పాటు చేయనున్న వైద్య కళాశాలకు, రూ. 470 కోట్లతో చేపట్టే ఏలూరు-తాండవ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తారన్నారు. తరువాత బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ఎటువంటి లోపాలకు తావివ్వకుండా అన్ని కార్యక్రమాలు సజావుగా జరగాలన్నారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అనకాపల్లి పోలీసు సూపరింటెండెంట్ బందోబస్తును పర్యవేక్షిస్తారని, రోడ్లు భవనాలు శాఖ హెలిప్యాడ్, బహిరంగ సభ జరిగే సభా స్థలం, పెండాళ్ళ ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలన్నారు. నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి పారిశుద్ధ్య పనులను చూడాలన్నారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి ఆర్డీవో ప్రధాన వేదిక ఏర్పాటును చూడాలన్నారు. జిల్లా రవాణా అధికారి అవసరమైన వాహనాల ఏర్పాటు, డిఆర్ డిఎ, డ్వామా, వ్యవసాయ శాఖ అధికారులు ప్రజలు సభాస్థలికి వెళ్లే ఏర్పాటు చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ, డిఆర్ డిఏ ప్రజలకు ఆహార ఏర్పాట్లు చూడాలన్నారు. అగ్నిమాపక దళం అప్రమత్తంగా ఉండాలని ఈ ఎఫ్ ఓను ఆదేశించారు. ముఖ్య ప్రణాళిక అధికారి, డిఎంఅండ్ఓ, ఉద్యానవన శాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులను వారికి కేటాయించిన పనులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో సమస్యలు ఉంటే పై అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు నిబ్బంది సమస్యయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌతమి సాలి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, నర్సీపట్నం ఆర్డీఓ భవాని శంకర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

కాపులకు వెంటనే రిజర్వేషన్లు అమలుచేయాలి మాజీ ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కాపుల రిజర్వేషన్లపై మంత్రి గుడివాడ అమర్నాథ్ ,ఇతర కాపు మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జిపీలా గోవిందసత్యనారాయణఆరోపించారు.చంద్రబాబు నాయుడు నీ,లోకేష్ లను విమర్శించడమే మంత్రి గుడివాడ అమర్నాథ్ అభివృద్ధి అనుకుంటున్నారని అన్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ డబ్బా మాటలు మాని అభివృద్ధి పై దృష్టి పెట్టాలని అన్నారు.చిత్తశుద్ధి ఉంటే వెంటనే కాపుల రిజర్వేషన్లపై శ్వేతపత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ రోజు అనకాపల్లి పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది కాపులు రిజ్వేషన్లు నోచుకోక కాపు యువత సామాజికంగా,ఆర్థికంగా, వెనుకబడి పోతున్నారని అన్నారు. సామాజికంగా,ఆర్థికంగా, వెనుకబడితరగతులకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సొంత జాబితాలను తయారు చేసుకోవచ్చని కేంద్ర సామాజిక న్యాయం సాధికారిత శాఖ సహాయం మంత్రి ప్రతిమ భౌమిక్ రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారని అయిన ప్పటికి జగన్ రెడ్డి ఎందుకూ స్పందించడం లేదని ప్రశ్నించారు.ఈరోజు ఉదయం అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2019లో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆసెంబ్లీలో చేసిన చట్టం చట్టబద్ధమేనని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగాలు, విద్యాసంస్థల, ప్రవేశాల్లో ఏ కులానికైనా ఓ బి సి రిజర్వేషన్ కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందని కేంద్రం స్పష్టం చేసిందని, దీనిపై వైకాపా ప్రభుత్వం ఉదాసీనత గా ఉంటుందని తెలిపారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కాపులకు కల్పించిన

5% రిజర్వేషన్లు రద్దు చేయడంతో గడిచిన 4 సంవత్సరాల కాలంలో కాపులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వైసీపీ కాపులను మోసం చేసిందని ఆరోపించారు.ఎన్నికల ప్రచార సభలో కాపులను మభ్యపెట్టి విష ప్రచారం చేశారని మేము అధికారులకు వస్తే తెలుగుదేశం ప్రభుత్వం కంటే ప్రతి సంవత్సరం రెండు వేల కోట్లు కాపు కార్పొరేషన్ కేటాయిస్తామని ఐదు సంవత్సరాలు కాలంలో 10 వేలు కోట్లు కేటాయించి కాపులు ప్రయోజనాలు కాపాడుతామని చెప్పిన జగన్ రెడ్డి కాపులకు మొండి చేయి చూపారని అన్నారు.కాపులకు తెలుగుదేశం ప్రభుత్వంలో కల్పించిన 5 శాతం రిజర్వేషన్లు తక్షణమే ప్రకటించాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టి బాలాజి, నరసింగరావు,నడిపల్లి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం భీమిలి శాఖ 21వ వార్షికోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని భీమిలిలో వెలసిన శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం 21వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు! ఈ సందర్భంగా పీఠం ఆధ్యాత్మిక గురువు డాక్టర్ ఉమర్ అలీషా హాజరై భక్తులకు అన్ని మతాల గురించి సవివరంగా వివరించారు. వేదాలు, ఉపనిషత్తులు, భగవత్ గీత వంటి ఆధ్యాత్మిక విషయాల గురించి ప్రజలకు తెలియజేశారు. నేడు ప్రపంచంలో హిందువులైనా, ముస్లింలైనా, క్రిస్టియనైనా, పార్సీలైనా మతం అనే అంశం లేదని, అందరికీ దేవుడే అని ఆయన అన్నారు. అతను తన కర్మల ఆధారంగా భగవంతుడు తన తదుపరి జన్మను నిర్ణయించాడు.జగద్గురు శంకరాచార్య జి ద్వారా మానవునికి అందించిన సందేశాన్ని మరియు బోధనలను అతను వివులంగా వెల్లడించాడు! మనం ఎవరికీ చెడు చేయకూడదు, చెడు మాటలు మాట్లాడకూడదు, అది మన కుటుంబం మరియు ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది! మానవ జన్మ గురించి వివులంగా వివరించారు.ఇంత వరకు ఎన్నో పూజల వల్లే మానవ జన్మ కలుగుతుందని చెప్పారు! ఆయన ఇంకా మాట్లాడుతూ, ఎవరు గురువు, మన తల్లిదండ్రులే మనకు గురువు, వారిని గౌరవించడం మరియు గౌరవించడం మన కర్తవ్యం, దాని వల్ల మన జీవితంలో చాలా పురోగతి ఉంది! ఈ ప్రపంచంలో ఆడ, మగ అనే రెండు కులాలు మాత్రమే ఉన్నాయి, దాని ప్రకారం ఈ రోజు మనం మన కర్తవ్యాలను నిర్వర్తిస్తూ భగవంతుని పట్ల భక్తి మరియు భక్తిని అనుసరించాలి. గత 3 రోజులుగా ఆశ్రమంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కెవి శర్మ, సీనియర్ తెలుగు జర్నలిస్టు పి రవిశంకర్ పాల్గొని గురువుగారి ఆశీస్సులు అందుకున్నారు.

ఆహ్లాదకరంగా ఉత్సాహంగా సాగిన తూర్పు కాపు ఫ్యామిలీ పిక్నిక్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గ తూర్పు కాపు ఫ్యామిలీ పిక్నిక్ శ్రీ హేమగిరి సత్యనారాయణ స్వామి కొండ పద్ద జరిగిన పిక్నిక్ కి ముందు జరిగిన సమావేశమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు లేని వారికి చేయూతనిచ్చి ముందుకు తీసుకువెళ్ళడమే నాయకులు లక్షణమని, ఎవరికి ఏ అవసరం వచ్చినా ఫోన్ కాల్ చేస్తే, సాధ్యమైనంత మేరకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అనకాపల్లి ప్రజలు తమ తండ్రి గుర్నాథ్ రావుని ఆదరించారని, ఈరోజు నన్ను కూడా ఆదరించి ఇంత వాడిని చేశారని, ప్రజా సమస్యలతో పాటు కులస్థుల సమస్యలు ఉంటే పరిష్కరిస్తానని, వన సమారాధనలో అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉన్నదని అన్నారు, ఈ సందర్భంగా అనకాపల్లి కి చెందిన సినీ డైరెక్టర్ కొరుకొండ రేవంత్ ను రాష్ట్ర మంత్రులు ఘనంగా సత్కరించారు. తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పలకా రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాజీ శాసనసభ్యులు పప్పల చలపతిరావు, చింతలపూడి వెంకటరామయ్య, రాష్ట్ర తూర్పు కాపు సంఘం చైర్మన్ మామిడి రాధాకృష్ణ ,జనసేన నాయకులు సుందరపు విజయ్ కుమార్, తూర్పు కాపు సంఘం కన్వీనర్ కే చంద్రమౌళి ఎర్రంశెట్టి సత్య రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోదా రవి, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, కార్పొరేటర్లు జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు, దొండ రాంబాబు పుప్పాల అప్పలరాజు మలపాల రమణరావు, బోడెపు గోవింద, సంఘ కార్యదర్శి ఎడ్ల శ్రీనాథరావు, కోశాధికారి సకలా గోవిందరావు, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు కాపు సంఘం పెద్దలు మంత్రులను శాసనసభ్యులను మాజీ శాసనసభ్యులను అందర్ని సత్కరించి మెమెంటో లు అందజేశారు, కార్పొరేటర్ లను ఎంపీపీ లను ఎంపీటీసీలను సర్పంచ్లను ప్రభుత్వ రంగ చైర్మన్ డైరెక్టర్ లను సత్కరించి మెమెంటో లు అందజేశారు.

నేడు విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ... ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అదీప్

పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రం పరవాడ జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఒకటైన 8 వ తరగతి విద్యార్థి,విద్యార్థినిలకు ట్యాబ్ లను మంగళవారం పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్, ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్, జడ్పిటిసి పైల సన్యాసిరాజు చేతులు మీదుగా పంపిణీ చేయనున్నట్లు మండల వైకాప పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వెన్నలపాలెం ఏసి కళ్యాణమండపంలో ఎమ్మెల్యే సమక్షంలో పరవాడ మండల స్థాయి సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, అధికారులు, సచివాలయం నూతన కన్వీనర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్లు ,ముఖ్య నాయకులు తో సమావేశం ఏర్పాటు చేయడమైనది. కావున ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని రామారావు కోరారు.

శతాబ్ది గాయకుడు శ్రీ ఘంటసాల పుస్తకావిష్కరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్. అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూష ణము ఆధ్వర్యంలో స్థానిక ఆర్.టి.సి.కాంప్లెక్స్ వద్ద గల శ్రీ వివేకానంద హాలు లో మధ్యాహ్నము 2 గంటల నుండి రాత్రి 9 గంటలవరకు జరిగిన కార్యక్రమము సభా కార్యక్రమములో ముందుగా ఘంటసాల చిత్ర పటానికి ముఖ్య అతిథి గౌరవ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ శ్రీమతి బి వి.సత్యవతి జ్యోతి ప్రజ్జ్వలన చేసి పూలమాల వేసి ఘన నివాళి లర్పించారు..ఈ సమావేశంలో ముఖ్య అతిథి డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ఘంటసాల మాస్టారు తన గానామృతము తో తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప మహనీయుడని వారి పాటలు,పద్యాలు, పుష్ప విలాపం,కుంతీ విలాపం,భగవద్గీత లాంటి కావ్యరచనలను పాడి చరిత్రలో నిలిచి పోయారని అన్నారు..

ఈ ఘంటసాల శత జయంతి వేడుకలను దేశ వ్యాప్తంగా ఘనముగ నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు..తదుపరి ఘంటసాల గారి అభినూన,ప్రముఖ రచయిత శ్రీ చల్లా సుబ్బారాయుడు (హైద్రాబాద్) రచించిన " శతాబ్ది గాయకుడు శ్రీ ఘంటసాల " పుస్తకం ను డాక్టర్ బి వి.సత్యవతి డాక్టర్ కె.విష్ణుమూర్తి ఆవిష్కరించారు..అలాగే సమాజానికి విశేష సేవలను అందించినమాటూరి శ్రీనివాసరావు , నాలిశేటి కుమార్ (విశాఖ పట్నం)కు " ఘంటసాల స్మారక విశిష్ట సేవా పురస్కారంలను ముఖ్య అతిథి డాక్టర్ బి వి.సత్యవతి చేతులమీదుగా అందజేసి వారిని అభినందించారు..అలాగే అనకాపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన తెలుగు సినిమా పాటలు,వ్యాసరచన పాటీలు,మరియు చిత్రలేఖనం పాటీలకు సుమారు 80 మంది పాటీదారులు పాల్గొనగా వారిలో విజేతలుగా నిలిచిన 27 మందికి ప్రథమ,ద్వితీయ, తృతీయ,మరియు ప్రత్యేక బహుమతులను, మెమెంటోలు, ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథి డాక్టర్ సత్యవతి డాక్టర్ కె.విష్ణుమూర్తి ల చేతులమీదుగా వారికి అంద జేసారు..ఈ కార్యక్రమం లో అతిథులు కదిరి రాము,శ్రీ బి.ఏ.స్వామి,జడ్జీలుగా తేజేశ్వరి, ఆర్.విశ్వ నాదO, బి.అనందరావు,పండూరి సత్య నారాయణ, వ్యవహరించారు..ఈ కార్యక్రమంలో వినకోట నిలేశ్ గుప్తా,సహాయ కార్య దర్శులు బల్లా శ్రీనివాసరావు, అల్లాడ శ్రీనివాసరావు,కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వరరావు, పట్నాల కృష్ణ మోహన్,దువ్వార నేతాజి,వై.సత్యం మాస్టారు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

స్పందనకు 133 వినతులు

విజయనగరం: జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన వినతుల కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 136 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 72 ఉన్నాయి. పింఛన్ కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, దొర పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

నవరత్నాలతో ... నవోదయం: అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలు అనేక కుటుంబాలలో వెలుగులు నింపుతున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ఆసరాతో పేదల జీవితాలు ఆనంద మయమయ్యాయి. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రజా ప్రతినిధుల వద్ద లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను పొందుతున్న వారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ మళ్లీ రావాలని కోరుకుంటున్నారు. అనకాపల్లి 82 వ వార్డులోని విజయరామరాజుపేట, శ్రీరామ్ నగర్, బర్మా కాలనీ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు మంజూరైన వివిధ పథకాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ ప్రాంతంలో రోడ్లు, మురుగు కాలువలు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సంబంధించిన సమస్యలను స్థానికులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాంతంలో కొంతమంది పింఛన్ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురాగా ఏమాత్రం అవకాశం ఉన్నా పింఛన్లు మంజూరు చేయడానికి సహకరించాలని మంత్రి అమర్నాథ్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ పేదలు కష్టాలు

తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి జీవితాలలో వెలుగు నింపేందుకు నవరత్నాల పథకాలను నిరంతరాయంగా అందిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు పేదల క్షేమాన్ని కోరుకోలేదని, తమ ప్రభుత్వం మాత్రం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందని చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉన్నా, పథకాలు ఆగకూడదన్న లక్ష్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అమర్నాథ్ అన్నారు.

ఇదిలా ఉండగా 10 లక్షల రూపాయలతో విజయరామరాజుపేట బాలగణపతి రోడ్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. అలాగే ఇన్కమ్ టాక్స్ పిఛీలో 23.50 లక్షలతో చేపట్టనున్న తారు రోడ్డు నిర్మాణానికి, 25.85 లక్షల రూపాయలతో చేపట్టనున్న కాలువల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గాంధీ నగర్ లోని 18 లక్షల రూపాయలతో ఆధునికరించి, ఐదు లక్షల రూపాయలతో సుందరీకరణ పనులు చేపట్టిన గాంధీ పార్కును అమర్నాథ్ ప్రారంభించారు. పార్కు ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి, 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, డాక్టర్ రామమూర్తి,అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్, మునూరు శ్రీను, పాలమరశెట్టి మురళీకృష్ణ, నాగరాజు, మంగరాజు, కడిమిశెట్టి సతీష్, త్రినాథ్, ఉగ్గిన శ్రీను, ఆదారి శ్రీను, దొడ్డి హరి, రత్నకుమారి, గున్నయ్య నాయుడు, సకల గోవింద, కారుకొండ కన్నబాబు, కొండూరు రవి, మనోజ్,ఉగ్గిన అప్పారావు, రమేష్, పిల్లా రాజు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల అధికారులు సహకరించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల అధికారులు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కోరారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా జివిఎంసి తీసుకున్న నిర్ణయం మేరకు వారంలో ఒక్క రోజు ప్రజా రచాణా అయిన, ఆటోలో తమ క్యాంపు కార్యాలయము నుండి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని స్పందన, డయల్ యువర్ మేయర్ కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలను ముగించుకొని ఆటోలో ఆరిలోవలోని తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం అధికమవుతుందని నగరంపై కాలుష్యం పడకుండా నియంత్రణ ఒకటే మార్గమని లేదంటే త్వరలోనే ఢిల్లి కాలుష్యాన్ని మించి పోతామని అందుకు నగర ప్రజలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు సహకరించి కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్యాన్ని నియంత్రించకపోతే దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడుతుందని తెలిపారు. అందుకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఇతర సంస్థలతో పాటు వివిధ కాలేజిల యాజమాన్యం వారి సిబ్బంది వారంలో ఒక రోజు ప్రజా రచాణాను ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.

భూ సమస్యలు లేని గ్రామాలు ఉండాలి అన్నదే జగనన్న శాశ్వత భూహక్కు పథకం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): దశాబ్దాల కాలంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి చూపించారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు వెంకటాపురం పంచాయతీ పరిధిలో గల నీలకంఠాపురం గ్రామం 70 మంది రైతన్నలకు సమగ్ర సర్వే చేసిన పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వైఎస్ఆర్ జగన్ అన్న శాశ్వత భూహక్కు మరియు భూ పదకం "మీ భూమి - మా హామీ" అనే రీ సర్వే బృహత్తర కార్యక్రమం ద్వారా 100 ఏళ్ల తరువాత రాష్ట్రంలో చేపట్టిన గొప్ప కార్యక్రమం అని సీతానగరం మండలం, నీలకంఠాపురం గ్రామంలో సోమవారం నాడు చేపట్టిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు రైతన్నలకు తెలియచేశారు. భూ వివాదాలను పరిష్కరించడం అన్నది సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఎమ్మెల్యే తెలిపారు. 100 ఏళ్ల తర్వాత సర్వే జరుగుతోందని, ఈ సర్వేను మన గ్రామంలో పూర్తిచేయడం ద్వారా మన ప్రాంత ప్రజలకు గొప్ప మేలు జరిగిందని అని ఏ ఒక్క రైతు కూడా భూ పట్టాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించ కుండా మీ ఇంటి వద్దకే మీ భూమి పత్రాలు అందచేసిన ఘనత మన సీఎం వైఎస్ జగన్ గారి ప్రభుత్వంనకు దక్కుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.మన రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూమిల రీసర్వే కార్యక్రమాన్ని మూడు దశల్లో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది అని, మొదటి దశలో 5,300, రెండో దశలో 5,700, మూడో దశలో 6,460 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేయడానికి కసరత్తు జరుగుతోంది అని ప్రజలకు తెలిపారు. మన గ్రామంలో ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చాలా మంది రైతులు తమ భూమి అన్లైన్ కాక రైతు భరోసా పథకంతో పాటు ఈ క్రాప్ చేయించుకోలేక పంటను అమ్ముకొనలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తన దృష్టికి తీసుకు రావడం జరిగింది అని వాటి అన్నిటికి వైఎస్ఆర్ జగన్ అన్న శాశ్వత భూహక్కు మరియు భూ పదకం ద్వారా పరిష్కారం చూపించడం జరిగింది అని ఈరోజు మీ గ్రామానికి విచ్చేసి మరీ మీకు మీ భూహక్కు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని అని కావున మీరంతా మన ప్రభుత్వంపై కృతజ్ఞతగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ ని మళ్లీ సీఎం గా వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఏం ఆర్ ఓ నంది వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు మామిడి బాబ్జి, ఎంపీపీ బలగ రమణమ్మ, వైస్ ఎంపీపీ టి సూర్యనారాయణ, మండల పార్టీ నాయకులు బలగ శ్రీరాములు నాయుడు, గ్రామ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ అర్ రాము, స్థానిక నాయకులు ఎగిరెడ్డి గోపాల్ నాయుడు, చుట్టు ప్రక్కల గ్రామాల సర్పంచ్లు జి అన్నం నాయుడు, బలగ శ్రీనివాసరావు, బొత్స ఉమామహేశ్వరరావు, వైసీపీ నాయకులు బుడితి ముకుందరావు, బి గౌరీనాయుడు, జి అప్పల నాయుడు, పోల బలరాం నాయుడు, మండల రెవెన్యూ అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామ రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి బోరమాంబ ఆలయం వద్ద అన్న సమారాధన

గాజువాక, (విశాఖ సమాచారమ్): విశాఖ వాసులు వాసులుగా ఉన్నటువంటి శ్రీ బోర్రమాంబ మైక్ మరియు లైటింగ్ టెంట్ హౌస్ డెకరేషన్ ఓనర్స్ యూనియన్ ఆరు వసంతాలు పూర్తి చేసుకొని ఏడు వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా అగనంపూడి శ్రీ బోర్రమాంబ ఆలయం వద్ద వనసమారధన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె. సత్యనారాయణ ఏ ఐ టి యు సి ప్రెసిడెంట్ స్టీల్ ప్లాంట్ మరియు ఎస్ బి ఎం లిమిటెడ్ ఓనర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కి సన్మానించారు. విశాఖ ఉక్కు అంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ ఉక్కు ని ప్రభుత్వ రంగంలో కొంసాగించాలని ఉక్కు నిర్వాసితులుకు న్యాయం చేయాలని, యూనియన్ మద్దత్తు ను తెలియజేసారు. ఈ కార్యక్రమము లో మాజీ ప్రెసిడెంట్ అధినేత, టి. నగేష్ , ప్రెసిడెంట్ , ఆర్. నారాయణరావు , సమక్షంలో మూతన బాడీ ఎన్నికలో చిన్నా సౌండ్స్, చిన్నా నీ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నట్లు తెలియపరిచారు, ఈ కార్యక్రమము లో, యూనియన్ నాయకులు, కమిటీ సభ్యులు, మరియు ఓనర్స్ మరియు వర్కర్స్ , తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందని 52 వేల కార్డుదారులకు భత్యం మంజూరు చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం అందని రేషన్ కార్డుదారులకు ఆహార భద్రత చట్టం సెక్షన్ 8 ప్రకారం భత్యం మంజూరు చేయాలని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో డిసెంబర్ నెలలో 51,990 మంది రేషన్ కార్డుదారులకు బియ్యం అందలేదని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రి కార్యాలయానికి ట్విట్టర్ వేదికగా వెంకటరమణ ట్వీట్ చేశారు. వివరాలు ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి నెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు రెగ్యులర్ ప్రజా పంపిణీ వ్యవస్థ నిత్యావసర సరుకులు పంపిణీ జరుగుతుంది, అయితే ఈ నెల 25వ తేదీ దాటినా జిల్లాలో పూర్తి స్థాయిలో కార్డుదారులకు బియ్యం పంపిణీ కాలేదన్నారు. జిల్లాలోని 1063 రేషన్ డిపోల్లో 5,40,169 రేషన్ కార్డులుండగా డిసెంబర్ నెలలో 4,88,179 (90.37శాతం) కార్డుదారులకు మాత్రమే సరుకులు పంపిణీ జరిగిందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ సరుకుల పంపిణీలో నవంబర్ నెలలో 5,40,036 రేషన్ కార్డులుండగా 5,00,428 (92.66 శాతం) కార్డుదారులకు సరుకులు పంపిణీ చేసి 6వ స్థానం సాధించగా డిసెంబర్లో 16వ స్థానానికి దిగజారిందన్నారు. దీనినిబట్టి జిల్లాలో పౌరసరఫరాల శాఖ పనితీరు, సేవలు ఏ విధంగా ఉన్నాయో తేటతెల్లమవుతుందన్నారు. అనకాపల్లి, పాయకరావుపేట, బుచ్చయ్యపేట తదితర మండలాల్లో బియ్యం అందక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి మండలంలో 14 డిపోల పరిధిలోని రేషన్ కార్డుదారుల్లో చాలామందికి పూర్తిగా బియ్యం అందలేదన్నారు. అందుకుగాను మండల స్థాయి స్టాక్ పాయింట్ నుంచి బియ్యం సకాలంలో రేషన్ డిపోలకు చేరకపోవడమేనన్నారు.

పీడీఎస్ బియ్యం డిసెంబర్ నెలలో పూర్తిగా పంపిణీ కాని నేపథ్యంలో ... జాతీయ ఆహార భద్రత చట్టంసెక్షన్ 28, రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాలు శాఖ ఆదేశాలు (జీవో ఎం.ఎస్.నెం. 25 తేది : 20-9-2013, సీసీఎస్. ఆర్ఇఎఫ్. నెం. ఎస్సిఎస్02-నెం.21/6/2022 తేది : 22-12-2022) లను అనుసరించి తనిఖీలు నిర్వహిస్తే అధికార యంత్రాంగం బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం బహిర్గతమవుతుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, డ్రెగ్రక్టర్, అనకాపల్లి జిల్లా కలక్టర్లకు ఈ మెయిల్, వాట్సప్ల ద్వారా వినతిపత్రాలను పంపామన్నారు. బియ్యం అందని కార్డుదారులు ఆహార భద్రత చట్టం సెక్షన్ 8 ప్రకారం భత్యం కోసం ఆహార భద్రత చట్టం డిస్ట్రిక్ట్ గ్రివెన్స్ రిడ్రసల్ ఆఫీసర్, జాయింట్ కలక్టర్ (జీసీ)కు దరఖాస్తులు చేసుకోవాలని కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

బాస్కెట్ బాల్ క్రీడాకారుల్ని అభినందించిన ఉపకులపతి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రూర్కెలా స్టీల్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించిన 2వ అజిత్ రాయ్ మెమోరియల్ ఆలిండియా ఇన్విటేషన్ టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రన్నర్స్గా నిలిచిన జెవిన్టియుకె బాస్కెట్బాల్ టీమ్ క్రీడాకారులను గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు సోమవారం ఉదయం విసి ఛాంబర్ నందు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ టోర్నమెంట్లో భాగంగా 10 టీమ్లలో జెవిన్టియుకె టీమ్ ఉత్తమ ప్రదర్శన కనబర్చి తమ ప్రత్యర్థిపై 9 పాయింట్ల తేడాతో రన్నర్స్గా నిలిచినట్లు యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్ కుమార్ తెలిపారు. జెవిన్టియుకె తరపున ఇదే టీమ్ దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడలలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా బాస్కెట్బాల్ టీమ్కు కోచ్గా వ్యవహరించిన డిఎస్ఏ బాస్కెట్బాల్ కోచ్ వి.ఆర్. రుద్ర, క్రీడాకారులను ఉపకులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజుకి పరిచయం చేశారు. ఇదే ఉత్సాహంతో మరింత ప్రతిభ కనబర్చి పాటిలలో విజయకేతనం ఎగురవేయాలని ఉపకులపతి ఆకాంక్షించారు. బాస్కెట్బాల్ టీమ్ కోచ్ మరియు క్రీడాకారులను అభినందించిన వారిలో రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్ అడ్మిషన్స్ డా.కె.పద్మరాజు తదితరులు ఉన్నారు.

కెమిస్ట్రీ విభాగంలో టి.ఎస్.ఎస్. జగన్మోహన్‌కు డాక్టరేట్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు టి.ఎస్.ఎస్.జగన్మోహన్ సిద్ధాంత వ్యాసం "ఏ స్టెబిలిటీ ఇండికేటింగ్ అనలిటికల్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఫర్ సింగిల్/మల్టీ-కాంపొనెంట్ డ్రగ్ మెలిక్యూల్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫార్మ్ బై అడ్వాన్స్డ్ క్రొమటోగ్రాఫిక్ టెక్నిక్స్" జెవిన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కెమిస్ట్రీ విభాగంలో లభించినది. టి.ఎస్.ఎస్.జగన్మోహన్ తన సిద్ధాంత వ్యాసాన్ని మహారాష్ట్ర రాష్ట్రం ముంబైలోని జాన్సన్ & జాన్సన్ (ప్రైవేట్ లిమిటెడ్ (జాన్సన్ ఫార్మాస్యూటికల్స్) అసోసియేట్ డైరెక్టర్ డా.హితేష్ ఏ జోగియా మరియు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లోని జెవిన్టియుహెచ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్టి) సెంటర్ ఫర్ కెమికల్ సైన్సెస్ & టెక్నాలజీలోని కెమిస్ట్రీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.కె.ముక్కంటి గార్ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.